Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
సోమవారం, ఆగస్టు 18, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## రాహుల్ గాంధీపై సాత్యకి సావర్కర్ కేసు



ముంబై: కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ న్యాయస్థానాన్ని ఉద్దేశపూర్వకంగా పక్కదారి పట్టించారని ఆరోపిస్తూ స్వాతంత్ర్యయోధుడు వీర్ సావర్కర్ మునిమనవడు సాత్యకి సావర్కర్ కేసు వేశారు. వీర్ సావర్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లుగా ఉన్న వీడియో తనకు అందలేదంటూ జూలై 29వ తేదీన రాహుల్ గాంధీ సమర్పించిన అఫిడవిట్ అబద్ధమని సాత్యకి పేర్కొన్నారు. రాహుల్ ప్రసంగం ఉన్న సీడీ సహా పిటిషనర్ అందజేసిన అన్ని పత్రాలు తమకు అందాయంటూ ఆయన లాయర్ కోర్టు ఎదుట అంగీకరించారని సావర్కర్ లాయర్ సంగ్రామ్ కొల్హాట్కర్ పేర్కొన్నారు.



## గ్రామీణ రోడ్ల పునర్‌నిర్మాణానికి రూ.143 కోట్లు

::: వర్షాల పరిస్థితిపై మంత్రి సమీక్ష

## లైసెన్స్‌డ్ సర్వేయర్లకు రేపట్నుంచి శిక్షణ

::: పొంగులేటి



## యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

::: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





### ఎన్‌డిఎ ఉపరాష్ట్రపతి అభ్యర్థి

## రాధాకృష్ణన్

న్యూఢిల్లీ: ఉప రాష్ట్రపతి పదవి ఎన్నికకు ఎన్‌డిఎ అభ్యర్థిగా మహారాష్ట్ర గ వర్నర్ సిపి.రాధాకృష్ణన్ ను ఎంపిక చేశారు. ఈ విషయాన్ని బిజెపి వర్గా లు ఆదివారం రాత్రి ప్ర కటించాయి. ఎన్‌డిఎ అభ్యర్థి ఎవరవుతారనే అంశంపై నెలరోజులు గా తీవ్ర ఉత్కంఠ నెలకొ ని ఉంది. ఆదివారం బి జెపి పార్లమెంటరీ పా ర్టీ సమావేశంలో సిపి రాధాకృష్ణన్ ఈ పదవికి అభ్యర్థిగా ఎంపిక చే సినట్లు, ఆయన ఎన్‌డిఎ తర ఫు అభ్యర్థి అవుతారని సమావేశం తరువాత బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ప్రకటించారు. ఇప్పటికే ఎన్‌డిఎలో మిత్రపక్షాల నుంచి ఉప రాష్ట్రపతి పదవికి అభ్య ర్థి ఎంపిక నిర్ణయాధికారం బిజెపికి వదిలిపెట్టిన దశలో, ఇప్పుడు బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఇప్పుడు మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన వారు. రెండుసార్లు ఎంపి అయ్యా రు. ఇక సిపి రాధాకృష్ణన్ పేరు ఖరారు కావడంతో మంగళవారం ఎన్‌డిఎ పార్లమెంట రీ పార్టీ సమావేశానికి పిలుపు నిచ్చారు. ఆ రోజున సిపి కూడా హాజరవుతారు. ఎన్‌డిఎ మిత్రపక్షాల నాయకులు కూడా వస్తారని వెల్లడైంది. సిపినే ఈ పదవికి ఎంపిక అవుతారని ముంబైలో ఉదయమే సంకేతాలు వెలువడ్డాయి. గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ముంబైలోని ప్రఖ్యాత సిద్ధి వినాయక దేవాలయానికి వె ళ్లి పూజాదికాలు నిర్వహించారు. ఉద్ధవ్ థాకరే శివసేన వర్గం ఎంపి సంజయ్ రౌత్ తరఫున కూడా అభినందనలు వెలువడ్డాయి. రాధాకృష్ణన్ తమిళనాడులోని

(మిగతా 2వ పేజీలో)

# 21న ఓయూకు సీఎం రేవంత్

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

### విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించనున్న సీఎం

హైదరాబాద్ : ఓయూ క్యాంపస్‌లో నిర్మించిన కొత్త హాస్టల్ భవనాలు, ఇతర అభివృద్ధి పనుల ప్రారంబోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 21న ఉస్మానియా యూనివర్సిటీకి రానున్నారు. యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.కాశీం ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలసి 21వ తేదీన ప్రారంబోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓయూలో రూ.80 కోట్ల వ్యయంతో నిర్మించిన రెండు హాస్టళ్ల భవనాలను ప్రారంభించడంతో పాటు గిరిజన సంక్షేమ శాఖ నిధులతో నిర్మించనున్న మరో రెండు కొత్త హాస్టల్ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో

(మిగతా 2వ పేజీలో)





### ఢిల్లీలో స్పేస్ హీరో

## శుభాంశు శుక్లాకు ఘన స్వాగతం



## కాళేశ్వరంపై కుట్రలు

::: మాజీ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట : కాళేశ్వరం మో టార్లు ఆన్ చేస్తారా.. లేకుంటే లక్షలాది రైతులతో కలి సి వెళ్లి మమ్మల్ని ఆన్ చేసుకోమంటారా అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు కాంగ్రె స్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడారు. సీఎం రేవం త్ రెడ్డి నేరపూరిత నిర్ణయాలతో నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుందన్నారు. బిఆర్ఎస్‌పై బురద చల్లడానికే కాళేశ్వరం మోటార్లను ఆన్ చేయడం లేదని మండిపడ్డారు. రాజకీయాలు మాని రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయాల ని సూచించారు. ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి ప్రాజెక్టులను నింపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాల కంటే రాజకీయాలే ము ఖ్యంగా మారాయన్నారు. కట్టిన ఇల్లు పెట్టిన పొయ్యిలాగా కాళేశ్వరం ప్రాజెక్టు ఉంటే ఈ ప్రభుత్వం నీళ్లను

(మిగతా 2వ పేజీలో)

# ఓట్ల చోరీ బట్టబయలై... ఈసీ బెంబేలు

### అందుకే అఫిడవిట్ డిమాండ్లు

### బీజేపీని అడగలేదేం: రాహుల్

### బిహార్‌లో ఓట్ల చోరీ వాస్తవం

### 'ఓటర్ అధికార్ యాత్ర'లో ఉద్ఘాటన



సాసారాం: కేంద్రం ఎన్నికల సంఘం బాగోతం దేశ ప్రజలందరికీ తెలిసిపోయిందని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. అధికార బీజేపీతో చేతులు కలిపి ఎన్నికల్లో ఈసీ అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల వేళ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరిట గోల్‌మాల్‌కు తెరతీశారన్నారు. అనుకూలురైన వ్యక్తులను ఓటర్ల జాబితాలో చేర్చి, వ్యతిరేకుల పేర్లు తొలగించి ఎన్నికల్లో నెగ్గేలా పెద్ద కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. "ఈసీ%-%బీజేపీ కుట్రలను ఎట్టి పరిస్థితుల్లోనూ సాగనివ్వబోం. ఎన్నికల చోరీని బిహార్ ప్రజలు సహించబోరు. పేదల ఓటు హక్కును కాపాడి తీరతాం" అన్నారు. బిహార్‌లోని సాసారాంలో ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో 'ఓటర్ అధికార్ యాత్ర'ను రాహుల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఓట్ల చోరీని బయటపెట్టాక ఈసీకి దిక్కుతోచడం లేదని ఎద్దేవా చేశారు. అందుకే అఫిడవిట్ దాఖలు చేయాలనే డిమాండ్లను తెరపైకి తెస్తోందని అన్నారు. "ఈసీ వెబ్‌సైట్ నుంచి తీసుకున్న డేటాతోనే ఓట్ల చోరీని బయటపెట్టా. అలాంటప్పుడు మళ్లీ అఫిడవిట్ ఎందుకు? ఓట్ల చోరీపై బీజేపీ నేతలు కూడా ప్రెస్‌మీట్ పెట్టి ఆరోపణలు చేశారు. అఫిడవిట్ దాఖలు చేయాలని వారినెందుకు అడగలేదు? ఎన్నికల వీడియో ఫుటేజీ కోరితే ఈసీ స్పందించకపోవడం వెనక మతలబేమిటి?" అని నిలదీశారు.

**ఓట్ల చోరీతోనే విజయం**

"ఇటీవల లోక్‌సభతో పాటు పలు అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీతోనే బీజేపీ గెలిచింది. మహారాష్ట్రలో కోటి మంది కొత్త ఓటర్లను చేర్చి అధికారంలోకి వచ్చింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆదే కుతంత్రం మొదలైంది. అడ్డదారిలో నెగ్గజూస్తున్నారు. వారి కుట్రలు సాగనివ్వం. బిహార్, అస్సాం, పశ్చిమ బెంగాల్ సహా ఎక్కడ ఓట్ల చోరీకి

(మిగతా 2వ పేజీలో)

### టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్‌పై

# చంద్రబాబు ఫైర్!

### జూనియర్ ఎన్టీఆర్ సినిమాపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వివాదాస్పద వ్యాఖ్యలు

### తెలుగు యువత నేతతో మాట్లాడిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్

### ఎమ్మెల్యే తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం

### గ్రూపు రాజకీయాలు, పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే సహించేది లేదని స్పష్టీకరణ

### మరో ఇద్దరు ఎమ్మెల్యేల పనితీరుపై కూడా సీఎం అసంతృప్తి

తెలుగుదేశం పార్టీలో గ్రూపు రాజకీయాలు, అంతర్గత విభేదాలపై ముఖ్యమంత్రి, పార్టీ అధినేత చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి, వర్గ పోరును ప్రోత్సహించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పనితీరుపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి నష్టం కలిగించే చర్యలు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే, 'వార్ 2' సినిమా విడుదల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, తెలుగు యువత నాయకుడు గుత్తా ధనుంజయ నాయుడుతో ఫోన్‌లో మాట్లాడిన ఆడియో సంభాషణ ఒకటి బయటకు వచ్చింది. లోకేశ్ గురించి మాట్లాడితే ఎవరినీ వదిలిపెట్టేది లేదని, అనంతపురంలో సినిమా ప్రదర్శనకు వీల్లేదంటూ ఎమ్మెల్యే తీవ్రమైన భాషలో హెచ్చరించినట్లు



(మిగతా 2వ పేజీలో)

# కాళేశ్వరంపై కుట్రలు



సముద్రంలోకి వదిలి పడావు పెడుతుందన్నారు.నంది మేడారంలో బటన్ నొక్కితే రోజుకి రెండు టీఎంసీల నీళ్లు వస్తాయన్నారు. నీళ్ల విలువ రైతులకు తెలుస్తుంది కానీ రేవంత్ రె డ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు తెలియదన్నారు. కెసిఆర్ రైతుబిడ్డ కాబట్టే నీటి విలువ తెలిసి ప్రతి నీటి బొట్టును వృథా చేయకుండా ప్రాజెక్టులు కట్టి ఒడిసిపట్టారని గుర్తు చేశారు.కృష్ణా,గోదావరి నీళ్లు సముద్రం పాలైతుంటే రేవంత్ రెడ్డి కళ్లప్పగించి చూస్తున్నాడని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని చెప్పిన అబద్ధాన్ని నిజం చేసేందుకే కాంగ్రెస్ సర్కార్ మోటార్లను ఆన్ చేయకుండా కుట్రలు చేస్తుందన్నారు. వరద నీటిని ఒడిసిపట్టి రిజర్వాయర్లు, చెరువులు నింపితే యాసంగిలో లక్షల ఎకరాల పంట పండుతుందన్నారు. అసలు ఈ రాష్ట్రంలో ఇరిగేషన్ శాఖకు మంత్రి ఉన్నాడా అని ప్రశ్నించారు. వెంటనే మోటార్లను ఆన్ చేసి రోజుకి రెండు టీఎంసీలు నీళ్లు మిడ్ మానేరుకు, అక్కడి నుండి మిగతా రిజర్వాయర్లకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కాళేశ్వరం మోటార్లను కక్షపూరితంగా పనికిరాకుండా చేయాలని రోజుకు రెండుసార్లు ఆన్ ఆఫ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చేస్తే మోటార్లు కాలిపోతాయని బీహెచ్ఈఎల్ చెప్పిన వినకపోవడం సిగ్గుచేటని అన్నారు.ఇవి ఇంట్లో ఉండే మోటార్లు కావని పదేపదే ఆన్ ఆఫ్ చేస్తే బెరింగ్లు చెడిపోయి మోటార్లు కాలిపోయే అవకాశం ఉంటుందన్నారు. దీంతో వేల కోట్ల నష్టం వాటిల్లుతుందన్నారు.శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో 62 వేల క్యూసెక్కుల వరద వస్తుందన్నారు. కడెం ప్రాజెక్టుకు లక్ష యాభై వేల క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ పూర్తి వరద కడెం ప్రాజెక్టు నుండి శ్రీపాద ఎల్లంపల్లి కి వస్తుందన్నారు. నంది మేడారంలో కటక ఒత్తితే రోజుకి రెండు టీఎంసీల నీళ్లు వచ్చి మిడ్ మానేరులో పడతాయన్నారు. వారం రోజుల కిందనే ఈ విషయాన్ని ఉత్తంమ్ కుమార్ రెడ్డికి తెలుపుతూ రాసిన ఉత్తరాన్ని పట్టించుకోవడం లేదన్నారు.అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బస్వాపూర్ రిజర్వాయర్లు ఖాళీగా ఉండడంతో పాటు చెరువులన్నీ ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ ప్రాజెక్టులు కట్టిన టీఎంసీ కంటే కెపాసిటీ కంటే చాలా తక్కువ టీఎంసీల నీళ్లు నిలువగా ఉన్నాయన్నారు. వెంటనే సరిపోయే టీఎంసీల నీళ్లను నింపాలన్నారు.ఈ రిజర్వాయర్‌లన్ని నింపితే యాసంగిలో లక్షల ఎకరాల్లో పంట పండుతుందన్నారు. ఈ వాన కాలంలో సగం సాగు కూడా కాలేదన్నారు. నీటిని ఒడిసిపడితే యాసంగిలోనైనా పూర్తి పంట పండే అవకాశం ఉంటుందన్నారు. తాను రాజకీయాల కోసం ఇవన్నీ చెప్పడం లేదని రాష్ట్ర మాజీ నీటిపారుదల శాఖ మంత్రి గా పనిచేసిన అవగాహనతో చెబుతున్నానన్నారు. రోజు కృష్ణా, గోదావరి నీళ్లు సముద్రం పాలయితుంటే గుడ్లప్పగించి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి చూడడం తప్ప ఏం చేయడం లేదన్నారు. కేసీఆర్, హరీష్ రావు, మా పార్టీ నాయకులపై మీకు కోపం ఉంటే మాకు శిక్షించాలి తప్ప రైతులకు ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు.ఎస్సారెస్పీలో 61 టిఎంసిలు వచ్చాయన్నారు. అలాగే లక్ష 51 క్యూసెక్కుల వరద ఎస్సారె-స్పీకి వస్తుందన్నారు. నీటిని విడుదల చేయకుండా ఈ ప్రభుత్వం రైతులను గోస పెడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్లీ కరువు మొదలైందన్నారు. ఒకవైపు ఎరువుల కోసం గంటల తరబడి లైన్లో నిలబడి చెప్పులు వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పంట పెట్టుబడి, రైతు బీమా,పంట బీమా, కరెంటు, సాగునీటి కోసం రైతులు ఎంతో ఎదురు చూస్తున్నారన్నారు. అదే కేసీఆర్ పాలనలో రైతులు ఏ రోజు ఇబ్బందులకు గురి కాలేదని గుర్తు చేశారు. కృష్ణా నదిలో హైడెల్ పవర్ ఉచితంగా ఉత్పత్తి అవుతుందన్నారు..జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్ లో రోజుకు 42 మిలియన్ యూనిట్లు కరెంటు ఉత్పత్తి అవుతదన్నారు.ఎమ్మార్పీ ప్రాజెక్టు మోటర్లు ఆన్ చేయక పోవడంతో నల్గొండ జిల్లాకి నష్టం జరుగుతుందన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ లో గేట్లు ఎత్తి నీళ్లను సముద్రంలోకి వదులుతున్నారు కానీ మోటర్లు ఆన్ చేసి నీళ్లను ఒడిసిపట్టడం లేదన్నారు. కల్వకుర్తిలో మూడు మోటర్లు నడపవలసి ఉంటే కేవలం ఒక్క మోటార్ మాత్రమే నడుపుతున్నారన్నారు.దేవాదులలో ఐదుగురు మంత్రులు వెళ్లి ఫేస్ 3 ప్రారంభించారని ఇప్పటికీ దేవాదుల మోటార్లు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించాడు.వరంగల్ జిల్లా రైతులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. అలాగే కల్వకుర్తి మోటార్ ఆన్ చేయక మహబూబ్‌నగర్ జిల్లాకి నష్టం చేకూరుతుందన్నారు.కాళేశ్వరం మోటార్ ఆన్ చేయకుంటే ఉమ్మడి కరీంనగర్, మెదక్, వరంగల్ జిల్లాలకు నష్టం జరుగుతుందన్నారు. కాంగ్రెసోళ్లు కమిషన్ల కోసం పనిచేయడం మాని రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేయాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు రాజనర్సు, రాధాకృష్ణ శర్మ, సంపత్ రెడ్డి, సోమిరెడ్డి, మాణిక్య రెడ్డి, భూపేష్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీహరి యాదవ్, రమేష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

## ::: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్: రాష్ట్రానికి కేటాయించిన విధంగా యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. యూరియా కేటాయింపులు, సరఫరా అంశంపై కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న తప్పులను కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఆగస్టు నెలాఖరులో నాలుగు నౌకల ద్వారా వచ్చే యూరియాలో ప్రతి నౌక నుంచి అదనంగా 20 వేలు టన్నుల యూరియాను కేటాయించాలని కేంద్రానికి మంత్రి తు మ్మల విజ్ఞప్తి చేశారు. ఆదివారం సచివాలయంలో రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతపై ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి రాష్ట్రం లో యూరియా పరిస్థితిని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికి సీజన్‌కు ముందే ఎరువులను కేటాయింపులు చేస్తుందని, అందులోభాగంగా తెలంగాణకు కూడా యూరియాతో కలిపి ఐదు రకాల ఎరువులను కేంద్రం కేటాయించిందని తెలిపారు. అందులో యూరియా 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, డిఏపి, కాంప్లెక్స్, ఎంవోపి, ఎస్ఎస్పి కలిపి మొత్తం 13.95 మెట్రిక్ టన్నుల మేరకు ఉన్నట్లు వివరించారు. ప్రస్తుత సీజన్ ప్రారంభానికి ముందు రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయింపులు జరిగినట్లు తెలిపారు.మంత్రి తుమ్మల మాట్లాడుతూ కేంద్రం కేటాయించిన 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటి వరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే సరఫరా చేసిందని, దీంతో 2.69 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఏర్పండిందని తెలిపారు. ఎప్రిల్ నుంచి ఆగస్టు వరకు కేటాయించిన 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో స్వదేశీ యూరియా 4.34 లక్షల మెట్రిక్ టన్నులు, దిగుమతి యూరియా 3.96 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, ఇందులో స్వదేశీ యూరియాలో 3.27 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, దిగుమతి యూరియాలో 2.05 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా సరఫరా అయ్యినట్లు మంత్రి తుమ్మల గణాంకాలను అధికారులకు వివరించారు.

### పార్లమెంటులో నిలదీయండి

రాష్ట్రంలో యూరియా కొరత విషయాన్ని పార్లమెంటు ఉభయ సభల్లో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ ఎంపీలను కోరారు. రాష్ట్రంలో యూరియా కొరత సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని ఆయన రాష్ట్ర ఎంపీలను కోరారు. ఈ ఏడాది వానాకాలం సీజన్ లో రైతులు యూరియా కొరతను ఎదుర్కొంటున్న పరిస్థితులను గుర్తించి పార్లమెంటులో ఆందోళన చేయాలని సూచించారు. కేటాయింపుల ప్రకారం పూర్తిస్థాయిలో యూరియా రాష్ట్రానికి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### రామగుండం ఫెర్టిలైజెర్స్ లోటు

స్వదేశీ యూరియాలో ప్రధానంగా రాష్ట్రానికి రామగుండం ఫెర్టిలైజర్స్ కంపెనీ(ఆర్ఎఫ్‌సిఎల్) నుంచి సరఫరా కావాల్సి ఉండగా, ఎప్రిల్ నుంచి ఆగస్టు వరకు 145 పనిదినాలకు గాను, 78 రోజుల పాటు రామగుండం ఫెర్టిలైజర్స్ లో ఉత్పత్తి జరగకపోవడం వల్ల రాష్ట్రానికి సరఫరా కావాల్సిన యూరియాలో పెద్ద లోటు ఏర్పడిందన్నారు. అంతేకాకుండా దిగుమతి ద్వారా సరఫరా కావాల్సిన యూరియాలో కొన్ని నెలలలో కొన్ని కంపెనీలు రాష్ట్రానికి సరఫరాలే చేయలేదని మంత్రి తెలిపారు.

### రాజకీయం చేస్తున్నారు

రాష్ట్రానికి రావాల్సిన యూరియా గణాంకాలు గుర్తించకుండా రాష్ట్ర బిజెపి నాయకులు రాజకీయం చేస్తున్నారని మంత్రి తుమ్మల మండిపడ్డారు. అవే లెక్కలతో రాష్ట్రం నుంచి తాను, వ్యవసాయ శాఖ అధికారులు కేంద్ర మంత్రి జెపి నడ్డా, కేంద్ర వ్యవసాయశాఖ అధికారులకు ఎన్నిసార్లు లేఖల ద్వారా సమస్యను వివరించినా పట్టించుకోకపోవడం గర్హనీయమన్నారు. యూరియా కొరత సమస్య బిజెపి పాలిత ప్రాంతాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాలతో పాటు, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, బిహార్, హర్యానా, పంజాబ్ రాష్ట్రాలలో కూడా ఉందన్నారు.

### యూరియా అమ్మకాలు అధికం

ఈసారి సీజన్ ముందుస్తుగా ప్రారంభంకావడం, మొక్కజొన్న లాంటి పంటలు అధికంగా సాగు చేయడం వల్ల గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత సంవత్సరం యూరియా అమ్మకాలు అధికంగా జరిగినట్లు గుర్తించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ముఖ్యంగా నల్లగొండ, గద్వాల, కరీంనగర్, నిజామాబాద్, పెద్దపల్లి లాంటి జిల్లాలలో గత సంవత్సరంతో పోలిస్తే అధికంగా అమ్మకాలు జరిగాయన్నారు.

### పక్కదారి పట్టకుండా టాస్క్ ఫోర్స్ నిఘా


రాష్ట్రంలో యూరియాను వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు మళ్లించకుండా టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ఎవరైనా యూరియాను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీచేశారు. జిల్లా కలెక్టర్లు, జిల్లా వ్యవసాయశాఖ అధికారులు, సంబంధిత అధికారులతో వ్యవసాయశాఖ కార్యదర్శి సోమవారం సమీక్ష నిర్వహించాలని మంత్రి సూచించారు. సమావేశంలో వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి గారు, హాకా ఎండి చంద్రశేఖర్, మార్క్ ఫెడ్ ఎండి శ్రీనివాస్ రెడ్డి , ఆగ్రోస్ ఎండి రాములు తదితరులు పాల్గొన్నారు.



# లైసెన్స్‌డ్ సర్వేయర్లకు రేపట్నుంచి శిక్షణ: పొంగులేటి

హైదరాబాద్: లైసెన్స్‌డ్ సర్వేయర్లకు రేపటి నుంచి రెండో విడత శిక్షణ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లకు 23 జిల్లా కేంద్రాల్లో రేపట్నుంచి శిక్షణ ఇస్తామని ప్రకటించారు. ఆదివారం మంత్రి మీడియాతో మాట్లాడారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్షలు జరిపారు. అభ్యర్థులు ఆయా జిల్లాల్లో సోమవారం ఉదయం పది గంటల లోపు రిపోర్ట్ చేయాలని సూచించారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలు అక్టోబర్ 2 నాటికి అందుబాటులోకి వస్తారని పొంగులేటి వివరించారు.

# పొంగుతున్న కృష్ణా, గోదావరి



నాగార్జునసాగర్ : ఎగువన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌తోపాటు తెలంగాణ, ఏపీలోనూ భారీ వర్షాలు కురుస్తుండటంతో కృష్ణా, గోదావరి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. కాళేశ్వరం త్రివేణీ సంగమం వద్ద గోదావరి, ప్రాణహిత నదుల ఉధృతి ఆదివారం మరింత పెరిగింది. కాళేశ్వరం వద్ద పుష్కర ఘాట్లను తాకుతూ 9.980 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తోంది. అన్నారం (సరస్వతి) బరాజ్ వద్ద ఇన్‌ఫ్లో 80 వేల క్యూసెక్కులకు చేరింది. బరాజ్‌లోని మొత్తం 66 గేట్లు ఎత్తి వరద మొత్తాన్ని దిగువకు విడుదల చేస్తున్నారు. మేడిగడ్డ బరాజ్‌కి 5.66 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా.. మొత్తం 85 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. మంథని మండలం సిరిపురం సమీపంలోని పార్వతి బరాజ్‌కి 1,84,330 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా.. అదేస్థాయిలో ఔట్ ఫ్లో కొనసాగుతోంది. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద 12.98 మీటర్లకు గోదావరి నీటి మట్టం చేరుకుంది. సోమవారం నాటికి మరింత పెరిగే అవకాశమున్నట్లు అధికారులు తెలిపారు. కొండాయి వద్ద జంపన్నవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో అధికారులు పడవల ద్వారా మల్యాల, కొండాయి, ఐలాపురం, గోవిందరాజు కాలనీ ప్రజలను తరలిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, తహసీల్దార్ జగదీశ్, ఎంపీడీఓ శ్రీనివాస్, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్ఓ క్రాంతికుమార్ తెలిపారు.



# ఢిల్లీలో స్పేస్ హీరో శుభాంశు శుక్లాకు ఘన స్వాగతం

ఢిల్లీ: భారత వ్యోమగామి శుభాంశు శుక్లా స్వదేశానికి చేరుకున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో స్పేస్ హీరో శుభాంశు శుక్లాకు ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఘన స్వాగతం పలికారు. ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీతో శుక్లా భేటీ కానున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం (ఐఎస్ఎస్)కి వెళ్లిన భారత వ్యోవగామి శుభాంశు శుక్లా జులై 15న తిరిగి భూమిపైకి చేరుకున్న విషయం తెలిసిందే. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు. మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్స్‌లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో జులై 15న మధ్యాహ్నం 3.01 గంటలకు ల్యాండ్ అయ్యారు. అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా (%ాష్ట్రబఎ్ష్ఘఅంష్ట్రబ ాష్ట్రబనెశ్రీఖ%) రికార్డు సృష్టించారు. కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు.

# ఎన్‌డిఎ ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్

కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి రెండుసార్లు బిజెపి తరఫున ఎంపిగా గెలుపొందడం విశేష పరిణామం. ఆయన గతంలో జార?ండ్ గవర్నర్‌గా ఉన్నప్పుడు తెలంగాణ గవర్నర్‌గానూ, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. అయితే అతి కొద్ది కాలమే . చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ (సిపి రాధాకృష్ణన్ ) 1957 అక్టోబర్ 20న అప్పటి మద్రాసు స్టేట్ ఇప్పుడు తమిళనాడు

**రాష్ట్రంలోని తిరుపూర్‌లో జన్మించారు.**

ఆయన వయస్సు 67 సంవత్సరాలు. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఈ పదవికి ఖాళీ ఏర్పడింది. ఇంతకు ముందటి లాగా కాకుండా ఇప్పుడు ఆర్ఎస్ఎస్‌కు , బిజెపి అగ్రనాయకత్వానికి అత్యంత విధేయతతో ఉండే వ్యక్తికి ,అందులోనూ గవర్నర్‌గా అనుభవం ఉండే వివాదరహితులకు ఈ కీలక స్థానం కల్పించాలని పార్టీ వర్గాలు భావిస్తూ వచ్చాయి. ఈ క్రమంలోనే పలు పేర్ల వడబోతల తరువాత ఈ గవర్నర్‌ను ఉప రాష్ట్రపతి పదవికి ఎంపిక చేశారని బిజెపి వర్గాలు తెలిపాయి. పోటీకి తమ అభ్యర్థిని దింపుతామని సరైన మెజార్టీ లేకపోయినా ప్రతిపక్షాలు తెలిపాయి. అయితే ఇప్పటివరకూ సంబంధిత విషయంపై ఎటువంటి సంప్రదింపులు జరగలేదు. కాగా ఈ నెల 21తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. విధేయతకు పెద్ద పీట క్రమంలోనే సిపికి ఈ స్థానం దక్కిందని వెల్లడైంది. ఉప రాష్ట్రపతి పదవికి ఎంపిక అయిన సిపి రాధాకృష్ణన్‌కు ప్రధాని మోడీ ఇతర నేతలు అభినందనలు తెలిపారు. ఆయన చిరకాల ప్రజా జీవితం, పరిపాలనా దక్షత, అంకితభావం, మేధాశక్తి ఇవన్నీ ఆయనకు మరింత గౌరవాన్ని ఆపాదించాయని ప్రధాని కితాబు వెలువరించారు.

# 21న ఓయూకు సీఎం రేవంత్

రూ.10 కోట్ల నిధులతో డిజిటల్ లైబ్రరీ రీడింగ్ రూం పనులను సైతం సీఎం ప్రారంభించనున్నారు. అనంతరం ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో తెలంగాణ విద్యా రంగంలో రావాల్సిన మార్పులు, ప్రభుత్వ ప్రణాళిక'అనే అంశంపై ముఖ్యమంత్రి.. ప్రొఫెసర్లు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. కాగా, గత ఇరవై ఏళ్ల కాలంలో ఓయూకు ముఖ్యమంత్రి వచ్చి ప్రసంగించడం ఇదే ప్రథమమని వీసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో 'సీఎం రీసెర్చ్ ఫెలో షిప్'తో పాటు విదేశీ పర్యటనకు వెళ్లే విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించే పథకాన్ని సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్నామని వీసీ తెలిపారు.

# గ్రామీణ రోడ్ల పునర్‌నిర్మాణానికి రూ.143 కోట్లు

## వర్షాల పరిస్థితిపై మంత్రి సీతక్క సమీక్ష

హైదరాబాద్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న 86.55 కి.మీ. మేర గ్రామీణ రహదారులను శాశ్వత ప్రాతిపదికన పునర్‌నిర్మించేందుకు రూ.143 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసినట్టు మంత్రి సీతక్కకు నివేదిక సమర్పించింది. వాటికి మరమ్మతు చేసి తాత్కాలికంగా పునరుద్ధరించేందుకు రూ.6.5 కోట్లు ఖర్చవుతాయని వెల్లడించింది. ఆదివారం మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్సుద్వారా వర్షాలపై పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామీణ రోడ్లకు జరిగిన నష్టంపై వివరాలను మంత్రి దృష్టికి తెచ్చారు. భారీ వర్షాలతో కొన్ని గ్రామాలకు రోడ్లు తెగి రాకపోకలు నిలిచిపోతే, తిరిగి పునరుద్ధరించామని ఈఎన్‌సీ అశోక్ పేర్కొన్నారు. కాగా, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో ఉండాలని, వరద తగ్గుముఖం పట్టగానే ఆయా ప్రాంతాల్లో జరిగిన నష్టం వివరాలను అంచనా వేసి వెంటనే మరమ్మతు చేసి ప్రజలకు ఇబ్బంది ఎదురుకాకుండా చూడాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# ఓట్ల చోరీ బట్టబయలైై... ఈసీ బెంబేలు

పాల్పడినా వారి బండారాన్ని ప్రజల ముందు పెడతాం" అన్నారు. ప్రధాని మోదీని ప్రమాదకరమైన వ్యక్తిగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభివర్ణించారు. పౌరుల ఓటు భద్రంగా ఉండాలంటే మోదీని ఓడించి ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యాన్ని వ్యతిరేకించిన ఆరెస్సెస్, సంఘ్‌ను మోదీ పొగడటం ఏమిటని మండిపడ్డారు. మోదీ పాలనలో యథేచ్ఛగా ఓట్ల చోరీ జరుగుతోందన్నారు. ఓటర్ అధికార్ యాత్ర బిహార్‌లో 20 జిల్లాల గుండా 16 రోజులు.. 1,300 కిలోమీటర్ల మేర ఈ యాత్ర కొనసాగనుంది. సెప్టెంబర్ 1న పాట్నాలో ముగుస్తుంది. ఆదివారం సభలో ఆర్జేడీ అధినేత లాలు ప్రసాద్, తేజస్వీ యాదవ్, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) నేతలు పాల్గొన్నారు.

# టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్‌పై చంద్రబాబు ఫైర్!

ఆ ఆడియోలో ఉంది. ఈ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ అంశం చంద్రబాబు దృష్టికి వెళ్లినట్టు తాజా పరిణామాల ద్వారా అర్థమవుతోంది. అనంతపురంతో పాటు ఆముదాలవలస, గుంటూరు ఈస్ట్ నియోజకవర్గాల ఎమ్మెల్యేల తీరుపై కూడా ఆయన అసహనంగా ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నేతల వ్యక్తిగత చర్యల వల్ల పార్టీకి నష్టం వాటిల్లితే, ఆ భారాన్ని పార్టీ ఎందుకు మోయాలని ఆయన సూటిగా ప్రశ్నించినట్లు సమాచారం. ఇలాంటివి పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

# పార్టీలకతీతంగా మున్నూరు కాపులు ఐక్యతతో ఉండి..
## రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో అభివృద్ధి సాధించాలి




### :- రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం పటేల్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపులు పార్టీలకతీతంగా ఐకమత్యంతో కలిసిమెలిసి ఉండి ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం పటేల్ అన్నారు. మేడిపల్లిలోని శంకర్ నగర్ లో పోతంశెట్టి భరత్ కుమార్ ఇంటి వద్ద పీర్జాదిగూడ కార్పొరేషన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బల్లెపు చంద్రశేఖర్ పటేల్ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం పటేల్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం పటేల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపు కులస్తులు ఐక్యతతో ఉండి పార్టీలకతీతంగా తమ హక్కులను సాధించుకుని మున్నూరు కాపులు ముందుకు పోయి అభివృద్ధి సాధించాలన్నారు. తాను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు పర్యటిస్తానని ఇందులో భాగంగా రాజకీయ, సామాజిక, విద్యా రంగాలలో అభివృద్ధి సాధించి మున్నూరు కాపు కులస్తుల ఐక్యతను చాటుకునేందుకు తాను కృషి చేస్తానన్నారు. హైదరాబాద్ లోని శ్రీనగర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్యాలయం ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్క మున్నూరు కాపు ముద్దుబిడ్డ తమను కలిసేందుకు ఎప్పుడైనా ఆఫీసుకు రావచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బల్లెపు చంద్రశేఖర్ ని తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించిన విషయం విధితమే. ఈ సందర్భంగా ఆయనను బల్లెపు చంద్రశేఖర్ ను ఆయన సన్మానించారు. అనంతరం మేడ్చల్ జిల్లా నియోజకవర్గంలోని రాష్ట్ర కార్యవర్గ సభ్యులను కూడా సన్మానించారు. ఇంత పెద్ద సన్మాన కార్యక్రమం నిర్వహించిన పీర్జాదిగూడ కార్పొరేషన్ లిమిట్స్ అధ్యక్షుడు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, బల్లెపు చంద్రశేఖర్ పటేల్ ని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్ కార్యవర్గ సభ్యులను సర్దార్ పుటం పురుషోత్తం పటేల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్ మామిళ్ల శ్రీనివాస్ పటేల్, కీసర దాయార మాజీ అధ్యక్షులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత వేల్పుల శ్రీనివాస్ పటేల్,వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట్ల శంకర్ పటేల్, కార్యనిర్వాక కార్యదర్శి గోనే శ్రీనివాస్ పటేల్,కర్యదర్శి కర్ర వెంకటేష్ పటేల్,సంయుక్త కార్యదర్శి పోతంశెట్టి వెంక టేష్ పటేల్,కీసర మండలం అధ్యక్షులు చిన్న మహేందర్ పటేల్,షామీర్ పేట మండలం అధ్యక్షులు చాట్లపల్లి నర్సింగ రావు పటేల్,కీసర మండలం మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు తోట నరేష్ పటేల్,కోశాధికారి మలయాళ రమేష్ పటేల్,ఉప్పల్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు..మండవ శ్రీశైలం పటేల్ మేడిపల్లి మండలం జర్నలిస్టుల సంఘం మాజీ అధ్యక్షులు సంకూరి మురళి పటేల్, పీర్జాదిగూడ మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి లక్కాకుల సంజీవ పటేల్, కోశాధికారి ఆకుల శ్రవణ్ కుమార్ పటేల్ కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## రామంతాపూర్ డివిజన్ వెంకట్ సాయి నగర్లో రూ.30 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు పూర్తి

### రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీ వాణి వెంకట్రావు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామంతాపూర్ డివిజన్‌లోని వెంకట్ సాయి నగర్లో రూ.30 లక్షల వ్యయంతో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను కార్పొరేటర్ బండారు శ్రీ వాణి వెంకట్రావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న వెంకట్ సాయి నగర్ ప్రజల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని, వారికి ఇచ్చిన మాట ప్రకారం పనులను పూర్తి చేశామన్నారు. ఇప్పుడు ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ సాయి నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లాడి నిరంజన్ గౌడ్, పడిగం నగేష్, తమ్మాలి రవి, బాలరాజ్ ,నాగరాజ్, మోహన్, భాస్కర్, శంకర్, గిదేష్, చందన్ సింగ్, నిరంజన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఉప్పల్ ఓల్డ్ విలేజ్‌లో కోటి 50 లక్షలతో సీసీ రోడ్,డ్రైనేజీ నిర్మాణ పనులు

### - ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ లోని ఓల్డ్ విలేజ్(భరత్ నగర్)లో 58 లక్షల తో సీసీ రోడ్డు ,92 లక్షలతో డ్రైనేజీ పనులు శనివారం పరిశీలించారు . ఇటీవలనే కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులను చేయిస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్ తో కలిసి ఓల్డ్ భరత్ నగర్ లోని అమృత్ రెడ్డి సంఘము ఏరియాలో జరుగుతున్న పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరలోనే ఉప్పల్ డివిజన్‌లోని మిగత ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న ఒపెన్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూడా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, ఈగా ఆంజనేయులు ముదిరాజ్, భూసం రఘునాథరెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, బుర్ర ఈశ్వర్ గౌడ్,వేముల పరమేష్, నల్ల రాజిరెడ్డి, స్వర్ణాకర్, అన్నపురెడ్డి చంద్రారెడ్డి, శివ యాదవ్, బల్ల పరమేష్, ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి,బజార్ నవీన్ గౌడ్, రంగుల శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దాం: ఎమ్మెల్యే శ్రీ గణేష్

### డ్రైనేజ్ పనులకు శ్రీకారంచుట్టిన ఎమ్మెల్యే, బోర్డుసభ్యురాలు బానుక నర్మద

కంటోన్మెంట్: ఆగస్టు 17 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ నియోజకవర్గం లోని వార్డు 6 అరవెల్లి ఎన్క్లేవ్, రాయల్ ఎన్క్లేవ్ కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఓపెన్ నాలా, ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్ తో కలిసి పనులను ప్రారంభించారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే కాలనీ వాసులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. అందులో భాగంగా కాలనీవాసులు విద్యుత్ ట్రాన్స్ఫారం కావాలని ఎమ్మెల్యేను కోరగా వెంటనే విద్యుత్ ఉన్నతాధికారులతో ఫోన్లో సంభాషించి ట్రాన్స్ఫారం అమర్చే విధంగా చూడాలని అధికారులకు సూచించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే పరిమి తమని, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, తెలిపారు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ద్వారా సమకూరుతున్న 303 కోట్ల రూపాయలతో కంటోన్మెంట్ నియోజకవర్గంలో గతంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరుగబోతుందని, అన్నారు. అందరం సమన్వయం చేసుకొని కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.



అనంతరం కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదామల్లికార్జున్ మీడియాతో మాట్లాడుతూ.. కంటోన్మెంట్ నిధులతో 39 లక్షల రూపాయల నూతన డ్రైనేజీ పనులు, మరియ ఓపెన్ నాలా పనులను ప్రారంభించాము అని అన్నారు రానున్న రోజుల్లో కంటోన్మెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా 5 కోట్ల రూపాయల కంటోన్మెంట్ నిధులతో అసంపూర్తిగా ఉన్న రోడ్లు మరియు వర్షాల కారణంగా కొట్టుకపోయిన రోడ్ల మరమ్మతులకు ఉపయోగించనున్నట్టు ఆమె వెల్లడించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ,బాణాల శ్రీనివాస్ రెడ్డి , ముప్పిడి మధుకర్, నగేష్ యాదవ్ మరియు బిజెపి వార్డ్ అధ్యక్షులు ప్రతీక్ జైన్,అజయ్ గౌడ్, స్వరూప,భారతి మరియు కాలనీకి సంబంధించి చంద్ర ప్రకాష్, జయగౌడ్, ప్రసాద్,వేణుగోపాల్ రెడ్డి,సురేష్, జ్ఞానేశ్వర్, రవి, సెల్వరాజ్,శ్రీరామ్,కన్నాబి రామ్,హర్ష,శివగ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి నాయకులు తదితర కాలనీ వాసులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## రేపు ఫ్రీ మెగా సర్జికల్ కరెక్షన్ హెల్త్ క్యాంప్ శిబిరం

హైద్రాబాద్: ఆగస్టు 16 : (వాయిస్ టూ డే) హైదరాబాద్ సోమజీ గూడ రాజ్ భవన్‌లోని సంస్కృతి రాజ్ భవన్ కమ్యూనిటీ హాల్ లో ఆగస్ట్ 18వ తేదీన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ %-%హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో డిసేబుల్ ట్రస్ట్, అగర్వాల్ సేవాదళ్%-%పిట్టి ట్రస్ట్, డాక్టర్ నారి చారిటబుల్ ట్రస్ట్, రవి హీలియోస్ హాస్పిటల్, వికలాంగుల నెట్‌వర్క్, వికలాంగుల హక్కుల సాధన సమితి, ఎఫ్ఈడీ, జన జాగృతి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఫ్రీ మెగా సర్జికల్ కరెక్షన్ హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, హైదరాబాద్ కలెక్టర్ హరి చందన దాసరి, ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ హాజరు కానున్నట్టు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ భీమ్ రెడ్డి, డిసేబుల్ ట్రస్ట్ సీఈఓ డా.విజయ్ భాస్కర్, డా.కీర్తన యాదవ్(నారి ఫౌండేషన్), నల్గొండ శ్రీనివాస్ (వికలాంగుల చైర్మన్), కిరణ్ గుత్తికొండ (స్టేట్ ప్రెసిడెంట్%-%డిసేబుల్ రైట్స్), యశోభ, నాగభూషణ్, వేను సంయుక్తంగా కలిసి పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ శిబిరంలో అందించబడే సేవలు వికలాంగులకు ఉచిత “శస్త్ర చికిత్సలు’ జనరల్ హెల్త్ చెకప్‌లు, డయాగ్నోస్టిక్ టెస్టులు, పోషకాహారం, కంటి పరీక్షలు-ఉచిత కళ్లజోడు పంపిణీ, దంత పరీక్షలు, క్యాలిపర్స్, వీల్ చైర్స్, ఎలక్ట్రిక్ మోటార్ వాహనాల పంపిణీ ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ విచ్చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.



## వివాహ రిషెప్షన్ వేడుకకు హాజరైన పలువురు నేతలు

నాచారం ఆగస్ట్ 17(వాయిస్ టుడే): బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు ముత్యాల గీతాదయాకర్రావు కుమారుడు కన్నాధ. వరలక్ష్మీ పావనీల రిషెప్షన్ వేడుక శనివారం రాత్రి కారా?నా లోని కె జె ఆర్ వైస్రాయి గార్డెన్స్లో ఘనంగా జరిగింది. ఈ వేడుకు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి, ఎమ్మార్పిఎస్ అధినేత మంద కృష్ణమాదిగ, తెలంగాణ ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్. దళిత సంఘర్షణ సమితి అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తదితరులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో ముత్యాల దయాకర్రావు, మల్లిగారి కుటుంభాల బంధుమిత్రులు, స్నేహితులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రావణమాసం వరలక్ష్మి వ్రత పూజలు

### భక్తిశ్రద్ధలతో కాలనీ మహిళా వర మహాలక్ష్మి వ్రతాలు



హైద్రాబాద్ ఆగస్ట్ 17(వాయిస్ టుడే):శ్రావణ శుక్ర వారం వరలక్ష్మీ వ్రతాలను ప్రజలందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సామూహిక వరలక్ష్మి వ్రతాలు, పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు. దీంతో మంజులరాంబాబు కుటుంబ సమేతంగా వారి నివాసంలో లక్ష్మీదేవి అమ్మవారిని బంగారు ఆభరణాలతో పువ్వులతో పట్టు చీరతో అలంకరించి, వివిధ రకరకాల నైవేద్యాలతో అమ్మవారికి సమర్పించారు. లక్ష్మీదేవి అమ్మవారిని లక్ష్మి అమ్మవారి కటాక్షంతో ప్రత్యేక పూజలు చేస్తూ లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం మహిళలకు వాయినాలు అందజేశారు.

## సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో సీసీ కెమెరాలు ప్రారంభం

### - ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ డివిజన్ లోని సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో సీసీ కెమెరాలను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. అదివారం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. కీలకమైన కేసుల చేధనలో సీసీ కెమెరాల పాత్ర గణనీయంగా ఉందన్నారు. ఇటీవల కాలంలో సీసీ కెమెరాల వినియోగం భారీగా పెరిగిందన్నారు. సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి,ఇన్ స్పెక్టర్ భాస్కర్,ఎస్ .ఐ చిరంజీవి, విచ్చేశారు. కార్యక్రమంలో సౌత్ స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి ,రమణయ్య,జాల శ్రీను ప్రతాప్ రెడ్డి,బకారం లక్ష్మణ్,లుకాస్,సల్ల ప్రభాకర్ రెడ్డి,దేవి రెడ్డి,బాసి రెడ్డి,నర్సీ రెడ్డి,తిరుమల్ రెడ్డి,నారాయణ రావు,హరీష్,నంగి శ్రీను ,నరేష్,భాష,యాదగిరి,హరి,సత్తి రెడ్డి,రంగా రెడ్డి రామ్ రెడ్డి,మాధవరావు,జాల వెంకటేష్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# బూత్ కమిటీ సమావేశం



జూబ్లీహిల్స్ 17 ఆగస్ట్ (కవాయిస్ టుడే ) ఎల్లారెడ్డి గూడ శ్రీనివాస్ నగర్ కాలనీ కమిటీ హాల్ లోని బూత్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసిన మంత్రులు... తుమ్మల నాగేశ్వరరావు.. పున్నం ప్రభాకర్.. చైర్మన్లు. ఇరువుర్తి అనిల్... రాయల్ నాగేశ్వరరావు జంగా రాఘవరెడ్డి .. టీ పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ అజరుద్దీన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ సివిఎన్ రెడ్డి.. బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.. మంత్రులు మాట్లాడుతూ నియోజకవర్గంలో 18 చైర్మన్లు ఉప ఎన్నికల్లో ప్రచారం చేస్తున్నట్టు తెలిపారు.. ఏ సమాచారం వచ్చిన ప్రతి ఒక్క నాయకుడు చైర్మన్ ను కలిసి వివరించాలని తెలిపారు.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ పార్టీ విజయం రాష్ట్ర అభివృద్ధి కి సంకేతం అని హైదరాబాద్ అభివృద్ధి మరింత జరగాలన్న ముఖ్యమంత్రి చేసే ప్రయత్నాలు సఫలీకృతం కావాలన్న ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించాలన్నారు.. 50వేల మెజార్టీతో గెలవాలని కోరారు..

నగరంలో ఎలివేటర్ కారిడార్ ,ములుగు లో రహదారి విస్తరణ కోసం కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి కలిశారని తెలిప్యారు..ప్రపంచ వ్యాప్తంగా హైదరాబాద్ నగరానికి ఎన్నో అవకాశాలు వచ్చాయి.. హైదరాబాద్ అభివృద్ధికి ఫోర్త్ సిటీ నుండి అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం జరుగుతుంది..ముసి ప్రక్షాళన జరుగుతుంది.దేశంలో ఎక్కడ నివసించాలి అని అనుకుంటే హైదరాబాద్ ఆప్షన్ తీసుకుంటున్నారు..ఇక్కడ అన్ని సౌకర్యాలు ఉన్నాయి..భద్రత లో హైదరాబాద్ ముందుంది..ల్యాండ్ బ్యాంక్ ఉందన్నారు..అన్ని రకాల విద్యా సంస్థలు ఉన్నాయి..

హైదరాబాద్ పారిశ్రామికంగా , టెక్నాలజీ పరంగా అభివృద్ధి చెందుతుంది..మన పిల్లలు మనమంతా సుఖ సంతోషాలతో బతకాలి అంటే ఏ ప్రభుత్వం ఉండాలని మీరు నిర్ణయం తీసుకోవాలి.జూబ్లీహిల్స్ లో ఈసారి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని ముఖ్యమంత్రి కి మద్దతుగా నిలుస్తామని స్థానికులు చెప్తున్నారు..కాంగ్రెస్ పార్టీలోకి ఎవరు వచ్చి మద్దతు తెలిపిన ఆహ్వానించాలి..పొన్నం ,తుమ్మల నాగశ్వర్ రావు.,వివేక్ వెంకట స్వామి..,కార్పోరేషన్ చైర్మన్ లు మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు..మీకు ఏ అవసరం ఉన్న ముఖ్యమంత్రి తో మాట్లాడి అన్ని సమస్యలు పరిష్కారం చేస్తాం

కార్యకర్తలకు నాయకులకు సరైన గుర్తింపు ఇచ్చే బాధ్యత పార్టీ తీసుకోవడం జరుగుతుందన్నారు..

రాబోయే ఏ ఎన్నిక అయినా సరే కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది.. కార్యక్రమాలు సజావుగా జరగాలి అంటే భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలి.తెలంగాణ రాష్ట్ర ఉప ఎన్నిక ఇతర రాష్ట్రాల పై ప్రభావం ఉంటుంది..దేశంలో ప్రతి రాష్ట్రం తెలంగాణ ను మోడల్ గా తీసుకుంటుంది..200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్, సన్న బియ్యం,నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం.ఈసారి మంచి వర్షాలు పడ్డాయి. దేశంలో అత్యధిక పంట పండుతున్న రాష్ట్రం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలోపేతం చేయండి..మాది మాటల ప్రభుతే కాదు చేతల ప్రభుత్వం..గతంలో 10 సంవత్సరాలుగా పరిపాలించి ఏం చేశారు..ఇప్పుడు మళ్ళీ వాళ్ళ మాటలు నమ్మవద్దు..గతంలో ఏం జరిగింది..ఇప్పుడు ఎలాంటి అభివృద్ధి జరుగుతుంది అనేది మీరే నిర్ణయించండి..మీకు ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకురండి.. మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత మాది నేతలంతా కలిసి ఐక్యంగా పని చేయాలి..బూత్ స్థాయి నుండి కోఆర్డినేట్ చేసుకొని ప్రతి వంద ఓట్ల వివరాలు మన వద్ద ఉండాలి. ప్రతి బూత్ లో మనకి మంచి మెజారిటీ రావాలన్నారు.. ఈ కార్యక్రమంలో నాగార్జున రెడ్డి మనోజ్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గున్నారు.



## సలీమ్ బాబా దర్గాహ లో ఉరుస్ షరీఫ్ కార్యక్రమంలో పాల్గున్న మాగంటి వజ్రనాథ్

జూబ్లీహిల్స్ ఆగస్ట్ 17( వాయిస్ టుడే) : రహమత్ నగర్ డివిజన్ లో ఉన్న సలీం బాబా దర్గాహ్ లో ఆదివారం రోజు ఉరుస్ షరీఫ్ కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాగంటి వజ్రనాథ్... వారు దర్గాహ పై చద్దార్ సమర్పించి ప్రార్ధనలు చేశారు.




## మెగా హెల్త్ క్యాంప్ ప్రాజెక్ట్ చైర్మన్ లయన్ శ్రీధర్ చందన్, లయన్ ఐతా రమేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### సికింద్రాబాద్ క్లబ్ అధ్యక్షులు లయన్ చంద్రమోహన్

కూకట్ పల్లిబీ ఆగష్టు 17(వాయిస్ టుడే): హైదరాబాద్ లయన్స్ క్లబ్ ఆఫ్ గ్లోబల్ ఆధ్వర్యంలో ఆర్బ్బర్గ్ కౌండిన్య గేటెడ్ కమ్యూనిటీ సుచిత్ర నందు నిర్వహించారు. రెనోవా హాస్పిటల్ సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ లో ఉన్న రెసిడెంట్స్ అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉచిత మెడికల్ క్యాంపును మా సొసైటీ లో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని కమ్యూనిటీ సభ్యులు లయన్స్ క్లబ్ అఫ్ సికింద్రాబాద్ పారడైస్ మరియు హైదరాబాద్ గ్లోబల్ ను అభినందించారు. ఈ సందర్భంగా క్లబ్ లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ క్లబ్ అధ్యక్షులు లయన్ చంద్రమోహన్ నరిసేపల్లి మరియు హైదరాబాద్ గ్లోబల్ క్లబ్ అధ్యక్షులు తుషార్ సాలని మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న మెకానికల్ లైఫ్ లో ఆరోగ్యన్ని కాపాడుకోవడం చాలా అవసరం, లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత హెల్త్ క్యాంప్స్ నిర్వహిస్తున్న వారికి వైద్య సేవలు అందిస్తూ, నిపుణులు చే సలహాలు, సూచనలు ఇవ్వడమే మా దెయ్యం అన్నారు. ఈ కార్యక్రమం లో రెండు క్లబ్ ల సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రమేష్ గుప్తా ఉత్సహంగా పాల్గొని విజయవంతం చేసారు.




## కూకట్‌పల్లి నియోజకవర్గం ఈ డబ్ల్యూఎస్ కమిషన్ మరియు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్ పల్లి, ఆగష్టు 17(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టె%శీ%గారి మాధవరెడ్డి ఆధ్వర్యంలో డిల్లీలోనీ జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన 36 గంటల ధర్నా కార్యక్రమానికి పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం నుండి పెద్ద సంఖ్యలో డిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలో ఉన్న వారిలో 90% పెదవారే ఉన్నారని, వారి కోసం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఈ డబ్ల్యూఎస్ కమిషన్ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్ల రామకృష్ణా రెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, గంగుల రాజి రెడ్డి, కార్ల తిరుపతి రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, తడికల రాజి రెడ్డి, డాకురి అక్కిరెడ్డి, ఏసిరెడ్డి శేఖర్ రెడ్డి, బేతెల్లి ఎల్లా రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, రామిరెడ్డి, కమలాకర్ రెడ్డి, యాకుబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కృష్ణాష్టమి సందర్భంగా మియాపూర్ డివిజన్ అల్విన్ కాలనీలో గోపిక..చిన్ని కృష్ణుడి వేషధారణలో.. మన్నే ఆరూష్ చంద్ర ఆర్యన్ దీరా తదితరుల దృశ్యం.

– ఉప్పల్
(వాయిస్ టుడే ప్రతినిధి):



## సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా.....

### నెమలి అనిల్ కుమార్... మల్లాపూర్ లో బస్తీ బాట

సికింద్రాబాద్, ఆగస్టు 17 (వాయిస్ టుడే ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఓల్డ్ మల్లాపూర్ ఈస్ట్ విలేజ్ లో నెమలి అనిల్ కుమార్ విస్తృత పర్యటన చేపట్టారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ మల్లాపూర్ ఈస్ట్ విలేజ్ లోని గాంధీ బొమ్మ వీధి,%ాజ% బస్తీ,%దీజ% బస్తీ మరియు %చీఖీజ% కాలనీలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పర్యటించడం జరిగింది. బస్తీలో ఉన్న ప్రధాన సమస్యల గురించి తెలుసుకొని ఉన్నతాధికారులతో మాట్లాదారు. పరమేశన్న సహకారం తో సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు మన సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు అండగా సీఎం రేవంత్ రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మార్ ప్రవీణ్ కుమార్...



సికింద్రాబాద్, ఆగస్టు 17 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఆర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. కవి రచయిత అందేశ్రీ రచించిన బుక్ ఆవిష్కరణకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డిని ప్రవీణ్ కుమార్ కలిశారు. అనంతరం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డ్స్ తో పాటు ఇల్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే అనేకమందికి రేషన్ కార్డుకు వచ్చాయని వారు సంతోషంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.



## ఘనంగా పినాకిని 18వ వార్షికోత్సవం

సికింద్రాబాద్, ఆగస్టు 17 (వాయిస్ టుడే ప్రతినిధి): మనిషికి ఆనందాన్ని ఆహ్లాదాన్ని అనుభూతిని కలిగించేవి కళలు అని సెట్విల్ సీ.ఇ.ఓ. ఎ.నాగేశ్వరావు, మేరా యువ భారత్ జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ 18వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని మురళీమోహన్ రాజు ఆధ్వర్యంలో వివిధ రంగాలలో ప్రతిభామూర్తులకు “స్ఫూర్తి అవార్డు” ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. స్ఫూర్తి అవార్డు గ్రహీతలు డాక్టర్ తెనాలి శ్రీహరి, మండవరాజు మల్లేశం, డాక్టర్ ఆమంచ అంజయ్య,సరస్వతి పద్మజ, మీసాల వజ్రమ్మ, దారా ప్రభావతి, బి.రాజేశ్వరి, నాగిరెడ్డి విజయనిర్మల, షేక్ గులాం హుస్సేన్, మరికంటి గోపాలకృష్ణ, డాక్టర్ ఎమ్.ఎస్.కె.షా, భూమన శ్రీశైల, డాక్టర్ రాచపాలెం రఘు, డాక్టర్ చీదరాల చెన్నయ్య, డాక్టర్ పి.ముత్తు, డాక్టర్ పి.వి.కిషోర్ కుమార్ యాదవ్, కేతా సుధాకర్ రెడ్డి, మరుపూరు రమేష్ లను శాలువా, మొమెంటో, మెడల్, దండ, ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ రమణయ్య, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పేరూరి ప్రదీప్, సామాజిక వేత్త ఎస్.ఎస్.యాదవ్, ఎల్.ఎమ్.షోరూం అధినేత బి.మురళీ కృష్ణ, షేక్ రియాజ్ బాషా, ఎన్.బలరామయ్య నాయుడు, సమాజ సేవకులు కల్లగుంట శ్రీకాంత్, డాక్టర్ గుర్రంకొండ సర్దార్, అందే శ్రీనివాసులు, నిర్వాహకులు కె.మురళీమోహన్ రాజు, టి.వెంకటేశ్వర్లు, రవి గోగులపల్లి, దశయ్య, ఎన్.సత్యనారాయణ రావు, నృత్య గురువు జోష్న, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.






## హలో హైదరాబాద్ స్పోర్ట్స్ & ఈవెంట్స్ ఆధ్వర్యంలో 3K హ్యాండ్లూమ్ శారీ వాక్‌లో పాల్గొన్న ప్రేమ్ కుమార్ దంపతులు

కూకట్ పల్లి, ఆగష్టు17(వాయిస్ టుడే): హలో హైదరాబాద్ స్పోర్ట్స్ ఈవెంట్స్ కమిటి లక్ష్మీ ఆధ్వర్యంలో 3%ఖ% హ్యాండ్లూమ్ శారీ వాక్ లో పాల్గొన్న ప్రేమ్ కుమార్ దంపతులు. కూకట్‌పల్లి లోని జేఎన్‌టియు వద్ద ప్రారంభమై ఫోరం మాల్ వరకు ఘనంగా హ్యాండ్లూమ్ శారీ వాక్ నిర్వహించారు. మన దేశ హస్తకళల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడమే చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు. ఈ వేడుకలో కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ శ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని హస్త కళాకారుల కష్టాలు గుర్తించి వారిని ఆదరించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వస్త్రాలు మన సంప్రదాయం, సంస్కృతి, గౌరవానికి ప్రతీకలని, ప్రతి ఒక్కరూ హ్యాండ్లూమ్ ఉత్పత్తులను ప్రోత్సహిస్తేనే స్థానిక కార్మికులకు ఉపాధి లభిస్తుంది, దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది” అని పేర్కొన్నారు,అందరూ సంప్రదాయ శారీలతో నడిచి చేనేత వస్త్రాల అందాన్ని ప్రదర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింతగా జరగాలని ప్రేమ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయలక్ష్మి జేఎన్‌టియు ఆడిటోరియంలో దీప ప్రజ్వలన జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హ్యాండ్లూమ్ వస్త్రాల ప్రాముఖ్యత, చేనేత కార్మికుల కృషి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,వీర మహిళలు మరియు కార్యకర్తలు, అనేక మంది స్థానిక మహిళలు, యువతీయువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,ఎమ్మెల్సీ చింతపండు నవీన్



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ చింతపండు నవీన్ తో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకముందు ఆలయ అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. గర్భలయంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి దర్శించుకొని మూల వర్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయం ముఖమండపంలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా స్వామివారి ప్రసాదం అందజేసిన ఆలయ ఈఓ వెంకట్రావు,స్వామివారి చిత్రా పటాన్ని అందజేసిన ఆలయ ట్రస్ట్ చేర్మెన్ అందజేశారు.అనంతరం ఆలయ ముఖ మండపం లో యాదగిరి ఆధ్యాత్మిక మాసపత్రిక ను మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆలయ క్యాంప్ కార్యాలయం లో ఈ-ఆఫీస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్, ఆగస్టు 17(వాయిస్ టుడే): వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొందిన అర్హులైన వారిని సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ముకరంపురలోని నగర కాంగ్రెస్ కార్యాలయంలో అన్నీ కలిపి అయిదు లక్షల ముప్పై వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపంలో సహాయం అందుతుందని ఇందిరమ్మ రాజ్యం అంటే ఈ విధంగా ఉంటుందని అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ కరీంనగర్ నియోజక వర్గ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.చెక్కులు పొందిన వారిలో మిర్జా ఉర్బాన,గాలిపల్లి అనూష, మంతెన విజయ,పథకాల శోభారాణి, మూల పుత్రమ్మ,రేష్మా తబసుమ్, బిషాన్ సింగ్ సర్దార్,మాచర్ల రాము, నందికొండ మణిదీప్,కాసర్ల అంజయ్య తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో శ్రవణ్ నాయక్,మూల రవీందర్ రెడ్డి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,షబానా మహమ్మద్, నదీమ్,మాసుం ఖాన్ పాల్గొన్నారు.



## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు కోసం ఈటల రాజేందర్‌ను కలిసిన బిసి కుల సంఘాల ఐక్యవేదిక

కరీంనగర్, ఆగస్టు 17(వాయిస్ టుడే): బిసి కుల సంఘాల ఐక్యవేదిక ఆద్వర్యంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌ను బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆద్వర్యంలో కరీంనగర్ లోని ఆర్ అండ్ బి అథిది గృహంలో కలిసి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా పార్లమెంట్ స్థాయిలో కృషి చెయ్యాలని కోరారు. తెలంగాణలో గతంలో కన్నా ఇప్పుడు బిసి ఉద్యమం బలోపేతం అవుతుందని అన్ని బిసి సంఘాలు అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీలు ఇప్పుడు బిసిల కోసం అలోచన చేసే అనివార్యత ఎర్పాటు అయ్యిందని పార్లమెంట్ లో బిసి పార్లమెంట్ సభ్యుడుగా మీరు కేంద్రంతో మాట్లాడి బిసి బిల్లు అమోదం తెలిపే విధంగా చర్యలు తీసుకోవాలని వారిని బిసి కుల సంఘాల కోరారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ బిసిల రాజ్యాధికారం కోసం నా ప్రయత్నం ఉంటుందని బిసి సమాజం అంతాఎకమై ఏకతాటిపైకి వచ్చి ఉద్యమం చేస్తే బిసిలకు రావలసిన అన్ని డిమాండ్ ల పరిష్కారం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల ఐల్యవేదిక నాయకులు కలర్ సత్తన్న, కర్రె శ్రీనివాస్, సిద్ది సంపత్ కనకయ్య ప్రజాపతి, ఎకుల రమేష్, రంగరవేణి లక్షణ్ ఉన్నారు.

## కార్మికనాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి



తొర్రూరు, ఆగస్ట్ 17 వాయిస్ టుడే : నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు కట్టుబడి ఉన్న ఆదర్శ నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి అని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బందు మహేందర్ తెలిపారు. కమ్యూనిస్టు నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి 10వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డు ప్రభుత్వ వెటర్నరీ హాస్పిటల్ ముందు కామ్రేడ్ శ్రీనివాస్ రెడ్డి స్థూపానికి, విగ్రహానికి పూలమాలలు వేసి బంధు మహేందర్, ముద్దం విక్రమ్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు.

నమ్మిన సిద్ధాంతం పట్ల, పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావం, అంచలంచలుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీలో శిఖరానికి చేరువయ్యారు పార్టీ పట్ల విశ్వాసం ఉన్న వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి అని, పాలకుర్తి నియోజకవర్గం లో ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిది అన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రీనివాస్ రెడ్డి అనేక పోరాటాలు నిర్వహించాడని గుర్తు చేశారు. అన్ని రకాల దోపిడీల నుండి సమాజాన్ని విముక్తి చేసేందుకు తన జీవితాన్నే అంకితం చేసిన కామ్రేడ్ ముద్దం స్వప్నాన్ని సాకారం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. నేటి తరం శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను,ఆదర్శాలను పుణికి పుచ్చుకొని ప్రజా సమస్యల పరిష్కారానికై అలుపెరుగని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్, కోటగిరి కాంతం, మల్లయ్య, పసుల యాకయ్య, ఎల్లయ్య, వెంకన్న,కృష్ణమూర్తి, రాములు, రామ్మూర్తి, అనీల్ ,రజనీకాంత్, యాకన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న జర్నలిస్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆదివారం పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు పిట్టల మధుసూదన్ పటేల్ కూతురు అభిజ్ఞ పటేల్-హేమంత్ పటేల్ వివాహానికి మామిడి సోమయ్యతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుడితాడు బాపురావు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గోపాల్, నాయకులు పంతాటి రవీందర్, సాదిక్ తదితరులు హాజరై వధూ వరులను ఆశీర్వదించారు. అదేవిధంగా వరంగల్ జిల్లా నర్సంపేట లో జరిగిన ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అడప నర్సింగ్ రావు కూతురు సమధ-ప్రసన్నకుమార్ ల వివాహానికి కూడా హాజరై వధూ వరులను ఆశీర్వదించారు.





# కాజీపేటలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

**పునకాలతో ఊగిన శివసత్తులు..**
**భక్తి శ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు**

**అకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు, నృత్యాలు..**

**పట్టణంలో వాడవాడన నెలకొన్న పండుగ వాతావరణం**

కాజీపేట, వాయిస్ టుడే: శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో కాజీపేటలో పోచమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా కాజీపేట 47వ డివిజన్ బాపూజీ నగర్ లోని పోచమ్మ గుడి లోని పోచమ్మ తల్లిని పట్టణంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉదయం ఆరు గంటల నుండే దర్శించుకొని తమ మొక్కులు సమర్పించారు. శివసత్తులు పూనకాలతో ఊగుతూ, నృత్యాలు చేస్తూ పోచమ్మ తల్లిని సంతోషంగా దర్శించుకున్నారు. కొండ్ర నర్సింగరావు శంకర్ సోదరుల ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి పోతురాజులు విచ్చేశారు. ఈ సందర్భంగా రాత్రి 8 గంటల సమయంలో కొండ్ర నర్సింగరావు గృహం నుండి పోతరాజులు పలారం బండి తో బయలుదేరగా పట్టణంలోని బాపూజీ నగర్ చౌరస్తా, కూరగాయల మార్కెట్, కాజీపేట చౌరస్తా మీదుగా తిరిగుతూ చివరకు బాపూజీ నగర్ లోని పోచమ్మ గుడికి రాత్రి 11 గంటలకు పలారం బండి తో పోతరాజులు చేరుకున్నారు. ఈ సందర్భంగా రోడ్డు వెంట యువకులు పోతరాజులతో కలిసి నృత్యాలు చేస్తూ సంతోషంగా పలారం బండిని పోచమ్మ గుడికి తీసుకువచ్చారు. అమ్మవారిని చూసిన వెంటనే పోతరాజులు పూనకంతో ఊగుతూ సంతోషంగా పోచమ్మ తల్లికి సాష్టాంగ నమస్కారాలు పెట్టి తమ భక్తి భావం చాటుకున్నారు. పూజలలో భాగంగా చివరగా మేక పిల్ల గొంతును నోటితో కొరికి తల మొండెం వేరుచేసి అమ్మవారిపై తమకున్న భక్తిని చాటుకున్నారు. పోచమ్మ తల్లి బోనాల సందర్భంగా కాజీపేట పట్టణంలో వీధి వీధి వాడవాడనా పండుగ వాతావరణం నెలకొంది. కాజీపేట లోని ప్రతి చికెన్ సెంటర్, మటన్ షాపులలో ఉదయం 5 గంటల నుండే జనాలు క్యూ కట్టారు. పట్టణంలోని ప్రజలు బోనాలు ఎత్తుకొని కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులను సమర్పించుకున్నారు. పలారం బండి ఊరేగింపులో పోతరాజుల విన్యాసాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కాజీపేట సిఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.




## రక్తదానం ప్రాణదానం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు....

సికింద్రాబాద్, ఆగస్టు 17 (వాయిస్ టుడే ప్రతినిధి): రక్తదానం చేస్తే ఇతరులకు ప్రాణదానం అవుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా రక్తదానం చేయాలని సూచించారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా లాలాపేట్ తార్నాక చిరంజీవి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఆదివారం తార్నాకలోని ప్రెసిడెంట్ ఫంక్షన్ హాల్ లో పి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏడవ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామేశ్వరం గౌడ్, అఖిల భారత చిరంజీవి యువత జాతీయ అధ్యక్షులు రవణం స్వామి నాయుడు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేస్తున్న యువతను అభినందించారు.అనంతరం రామచంద్రరావు మాట్లాడుతూ తలోసీమా వ్యాధిగ్రస్తులకు రక్తం ఎంత అవసరమని దాతలు ముందుకు వచ్చి రక్తం ఇవ్వడం వలన వారు ఆరోగ్యంగా ఉంటున్నారని తెలిపారు. అన్నిటికన్నా ముఖ్యం రక్తదానమని ప్రతి ఒక్కరు దానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, స్టాలిన్ కృష్ణవేణి, కిరణ్ కుమార్ గౌడ్, ఏ పరశురాం, కల్చర్ బాయ్, మనోహర్, యాక్టర్ శివ శంకర్, యాదగిరి, బండి రమేష్, సురేష్ ,అమర్, సర్వేశ్, మధుకర్, కర్ణాకర్ పాల్గొన్నారు.




## రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలు కాపాడండి

### సోషల్ వర్కర్ ర్యాల రాజేందర్ యాదవ్...

సికింద్రాబాద్, ఆగస్టు 17 (వాయిస్ టుడే ప్రతినిధి): రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడాలని సోషల్ వర్కర్ ర్యాల రాజేందర్ యాదవ్ కోరారు. చిరంజీవి జన్మదిన సందర్భంగా తార్నాకలోని ప్రెసిడెంట్ ఫంక్షన్ హాల్లో పి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏడవ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేందర్ యాదవ్ హాజరై రక్తదానం చేసిన యువతను అప్రిసెట్ చేస్తూ వారికి సర్టిఫికెట్స్ ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సరైన సమయంలో రక్తం దొరకక చాలామంది చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రక్తదానం చేయడం వలన వారి ప్రాణాలను కాపాడిన వారిమి అవుతామని తెలిపారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేస్తూ ఇతరులను ఆదుకోవాలని కోరారు.



## రామేశ్వర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన మధుకర్

సికింద్రాబాద్, ఆగస్టు 15 (వాయిస్ టుడే ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తీగుళ్ల రామేశ్వర్ గౌడ్ జన్మదినం సందర్భంగా సికింద్రాబాద్ లో బర్త్డే వేడుకలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా ఆదివారం తార్నాకలోని వివిధ ప్రాంతాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండెల్లి మధుకర్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రామేశ్వర్ గౌడ్ ను కలిసి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ యువ ప్రో కబడ్డీకి నూకలమర్రి వాసి ఎంపిక

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ /రాజన్నసిరిసిల్ల జిల్లా: వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి గ్రామ కబడ్డి క్రీడాకారుడు చందనం ప్రశాంత్ తెలంగాణ యువ ప్రో కబడ్డీ జట్టు లో స్థానం దక్కించుకునందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ప్రశాంత్ గతములో జాతీయ స్థాయిలో కబడ్డి లో పాల్గొని మా గ్రామానికి పేరు తేవడం జరిగింది. ఇపుడు ఆగస్టు నెలలో 24 నుండి ప్రారంభం కానున్న తెలంగాణ యువ ప్రో కబడ్డీ జట్టు లో స్థానం దక్కించుకునందుకు ప్రశాంత్ ను జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు సోమినేని బాలు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ప్రపంచ స్థాయిలో కబడ్డి లో పాల్గొని మా గ్రామానికి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము.



# నూతన విద్యా విధానం 2020ని రద్దు చేయాలి

### దేశంలో శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయాలి

### ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వర్ణ వెంటర్ రెడ్డి



కరీంనగర్,ఆగస్టు 17(వాయిస్ టుడే): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోతిరాంపూర్ లోని ముకుందల లాల్ మిశ్రా భవన్ లో విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహించారు.క్లాస్ బోధించడానికి ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వర్ణ వెంటర్ రెడ్డి రావడం జరిగింది. వారు మాట్లాడుతూ రోజురోజుకీ మూఢనమ్మకాలు పెరిగిపోతున్నాయని వారు తెలియజేశారు.కులాలు మతాల పేరిట విద్యార్థుల మెదడులో విషాన్ని నింపుతున్న పరిస్థితి ఉందని తెలియజేశారు.కావున కులాల, మతాలకు అతీతంగా ప్రతి విద్యార్థికి సమానమైన విద్య ఈ దేశంలో ఉండాలని వారు అన్నారు. దానికై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని వారు గుర్తు చేశారు. జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులకు కరీంనగర్ జిల్లా నుండి అన్ని మండలాలలోని కార్యకర్తలు హాజరు కావడం జరిగింది. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నూతన విద్య విధానం 2020 తీసుకువచ్చి విద్యారంగాన్ని పూర్తిగా విచ్ఛిన్నం చేస్తూ మహనీయుల చరిత్రను వక్రీకరిస్తున్నారు అని వారు తెలియజేశారు. ఈ నూతన విద్యా విధానం వలన ప్రైమరీ విద్యకు పేద విద్యార్థులు దూరమయ్యే పరిస్థితి ఉంది.కావున నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని వారు తెలియజేశారు.కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ నేను ఎంపీ నైతే కరీంనగర్ ని విద్యా హబ్ గా మార్చుత అని చెప్పి కేంద్రమంత్రి స్థాయిలో ఉండికూడా కనీసం ఇప్పటివరకు కరీంనగర్లో ఐఐటి గాని ఎన్ఐటి గాని తీసుకు రావడంలో విఫలమయ్యారని తెలియజేశారు. కావున కరీంనగర్ ని విద్యా హబ్బుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్,ఉపాధ్యక్షులు పోడిశెట్టి అభిలాష్,వినయ్ సాగర్ సహాయ కార్యదర్శులు,భోగేశ్వర్ గట్టు ఆకాష్, జిల్లా కమిటీ సభ్యులు సందేశ్ రాకేష్ మానస తేజశ్రీ పాల్గొన్నారు.



## ధర్మారం గ్రామంలో పోలీస్ కమ్యూనిటీ అవగాహన సదస్సు

వాయిస్ టుడే ప్రతినిధి, కోనరావుపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో పోలీస్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. కోనరావుపేట ఎస్ఐ కె. ప్రశాంత్ రెడ్డి ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, వ్యవసాయ భద్రతపై విలువైన సూచనలు అందించారు. సమాజంలో వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాలు గురించి హెచ్చరిస్తూ, గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంకు అధికారులు, ఆరోగ్యశ్రీ అధికారులు పేరుతో ఫోన్ చేసి ఖాతా వివరాలు, %ఊూ%లు అడుగుతున్నారని, అలాంటి మోసపూరిత కాల్స్‌ను నమ్మకూడదని సూచించారు. వాట్సాప్‌లో వచ్చే కిసాన్ యాప్ వంటి అనుమానాస్పద అప్లికేషన్లను డౌన్‌లోడ్ చేయరాదని, వాటి ద్వారా బ్యాంక్ వివరాలు దొంగల చేతికి చేరే ప్రమాదం ఉందని తెలిపారు. ఎవరు మోసానికి గురైతే వెంటనే 1930 నంబరుకు కాల్ చేయాలని లేదా %ఙఙ.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీఙ.ఱఅ% వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేవిధంగా, ప్రజల రోడ్డు భద్రతపై దృష్టి సారిస్తూ, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించడం, వాహన బీమా చేయించుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనం నడపరాదని, ప్రమాదం సంభవించినపుడు 100 డయల్ చేయాలని, కానీ అత్యవసర పరిస్థితుల్లోనే ఆ సేవను వినియోగించుకోవాలని హెచ్చరించారు. ఎవరైనా అనవసరంగా 100 నంబరును దుర్వినియోగం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక జారీ చేశారు. ఇక వర్షాకాలం దృష్ట్యా రైతులు కరెంట్ మోటార్ల దగ్గర జాగ్రత్తలు పాటించాలి అని, ప్రాణ భద్రతకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా పోలీస్ స్టేషన్‌కి రావచ్చని, పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్ఐ స్పష్టం చేశారు. ఈ సదస్సులో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, పోలీసుల సూచనలకు స్పందించారు.



## బుద్ధవనం సందర్శించిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కార్యదర్శి

నాగార్జునసాగర్ ఆగస్టు 17:: నాగార్జున సాగర్ లోని బుద్ధవనాని ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సెక్రటరీ( తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి) గుగులోతు రవి కుటుంబ సమేతంగా సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను, ఎత్తిపోతల జలపాతాన్ని, నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించిన అనంతరం బుద్ధవనాన్ని ఆయన సందర్శించారు. బుద్ధ వనములోని బుద్ధ పాదాల వద్ద వందనం సమర్పించిన అనంతరం బుద్ధ చరిత వనం, జాతకవనం, ధ్యాన వనం, స్తూప వనాలను సందర్శించి మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో కొద్దిసేపు ధ్యానం చేశారు. ఈ సందర్భంగా బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ గుగులోతు రవి చే బుద్ధ జ్యోతి వెలిగింపజేసి పంచశీల కండువాలతో సన్మానించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ డ్యాం వివరాలను, నాగార్జునకొండ, బుద్ధవనం చారిత్రక విశేషాలను వివరించారు. వీరితోపాటు రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండా శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.





# పేదల పక్షాన పోరాడిన వంగవీటి రంగా - మీ గుండెల్లో శాశ్వతంగా నిలిచాడు వంగవీటి రాధాకృష్ణ

### రిక్షా ఆటో రిక్షా ఆటోనగర్ కార్మిక,బలహీనుల పక్షాన పోరాడిన యోధుడు వంగవీటి రంగా

### - చందు జనార్ధన్ రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు



రామచంద్రపిరం/తల్లాడ/ఖమ్మం : రాజకీయాల కతీతం గా పేద ప్రజల సంక్షేమం కోసం పోరాడితే స్వర్గీయ వంగవీటి మోహనరంగా వలె శాశ్వతంగా సమాజం లో నిలిచి పోతారని వంగవీటి రాధా కృష్ణ అన్నారు.ఆదివారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం లో రామచంద్రపురం గ్రామం లో అభిమాని సుద నరసింహారావు ఏర్పాటుచేసిన వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని ఆయన తనయుడు వంగవీటి రాధా కృష్ణ ఆవిష్కరించి ప్రసంగించారు.రాజకీయాల్లో కొనసాగే నాయకులు సైతం పేద ప్రజల పక్షాన పోరాడితే రంగా గారి వాలి ప్రజల గుండెల్లో శాశ్వతం గా నిలిచి పోతారని అభిప్రాయ పడ్డారు.స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారు కులాలకతీతంగా పేదల పక్షాన పోరాడారని ఆయన అందరి వాడని రాధా కృష్ణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సత్తుపల్లి శాసన సభ్యులు శ్రీమతి రాగమయి మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా కు ప్రజల్లో ఉన్న ఆదరణ చాలా గొప్పదని పేర్కొన్నారు.వారి తనయుడు రాధాకృష్ణ కు గొప్ప ఆదరణ ఉందని రాజకీయ భవిష్యత్తు కూడా మరిన్ని అవకాశాలు రావాలని కోరారు.ఈ కార్య క్రమం లో పాల్గొన్న రాష్ట్ర కాపు జే ఏ సి అధ్యక్షులు చందు జనార్ధన్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధులు వంగవీటి మోహనరంగా అని కొనియాడారు.రిక్షా కేర్మికులు,ఆటో రిక్షా కార్మికులు,ఆటోనగర్ కార్మికులు,కూలీల పక్షాన నిలిచిన వంగవీటి మోహన రంగా విజయ వాడ లో పేదల ఇంటి స్థలాల కోసం నిత్యం పోరాడేవారని చందు జనార్ధన్ తెలిపారు.ఆయన తనయుడు వంగవీటి రాధా కృష్ణ కు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న క్రేజ్ చాలా గొప్పదని ఏ కార్యమాలకి వెళ్ళినా యువత ఆయన వెంట ఉండే అభిమానం వేల కట్ట లేనిదని అన్నారు.మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ అధ్యక్షత వహించగా అక్కల గాంధీ,నంబూరి శ్రీనివాసరావు, కట్టరంగారావు, తాళ్లూరి హనుమంతరావు,సుంకర సాంబశివరావు, కె రాజేంద్ర,బాపట్ల మురళి,హారిక నాయుడు,పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి



### ఆర్ఎస్ఎస్ కరీంనగర్ సహ సంపర్క ప్రముక్ కుమ్మరి కుంట సుధాకర్ జి

తిమ్మాపూర్,ఆగస్టు 17(వాయిస్ టుడే): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలనిఆర్ఎస్ఎస్ కరీంనగర్ సహ సంపర్క ప్రముక్ కుమ్మరి కుంట సుధాకర్ జి పిలుపునిచ్చారు.త్వరలో నిర్వహించబోయే శతాబ్ది ఉత్సవాల సందర్భంగా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలోని ఫంక్షన్ హాల్ తిమ్మాపూర్ ఖండ స్వయం సేవకుల సమ్మేళన సమావేశం నిర్వహించారు. తిమ్మాపూర్ ఖండ స్థాయిలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో చిగురుమామిడి, తిమ్మాపూర్, గన్నేరువరం మండలాలకు చెందిన స్వయం సేవకులతో పాటుగా వివిధ క్షేత్రాలకు సంబందించిన వారు,వివిధ పార్టీ లలో ప్రాథినిత్యం వహించే హైందవ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమ్మేళనానికి ముఖ్య వక్తగా హాజరైన కుమ్మరి కుంట సుధాకర్ జి మాట్లాడుతూ 1925 అక్టోబర్ 2 నాగ్ పూర్ లో ప్రారంభించబడిన సంఘం ఈ ఏడాది అక్టోబర్ తో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నదని పేర్కొన్నారు. కేవలం నలుగురు వ్యక్తులతో ఏర్పాటు చేయబడిన సంఘం నేడు లక్షలాది మంది స్వయం సేవకులతో విరాజిల్లుతున్నదని తెలిపారు. ఒకలక్ష్యం తో 100 ఏళ్లుగా కొనసాగుతున్న ఏకైక సంస్థ ఆర్ ఎస్ ఎస్ అని పేర్కొన్నారు.డా కేశవరామ్ హెగ్డేవర్ లాంటి వ్యక్తులతో స్థాపించిన సంఘం ఈ రోజు భారత దేశంలో ఒక శక్తిగా అవతరించిందని అన్నారు. దేశానికి మనమేమిస్తున్నామనే బృహత్తర ఆలోచననే సంఘం సమాజానికి సూచిస్తున్నదని తెలిపారు.రాబోయే శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఖండ స్థాయిలోని ఉప మండలాల గ్రామాల్లో శాఖ కార్యక్రమాలను నిరంతరంగంగా నిర్వహించడం,ప్రతీ ఇంటికి వెళ్లి సంఘం లక్ష్యాలను వివరించడం, దసరా ఉత్సవాలలో హైందవ సమాజాన్ని పాత్రులను చేయడం,పథ సంచలన్ కార్యక్రమాన్ని నిర్వహించడం లాంటి లక్ష్యాలను విజయవంతం చేసే దిశగా ప్రతీ స్వయం సేవక్ కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ప్రాంత సామాజిక సమరత సహ కార్యదర్శి పుల్లూరి రామారావు ,ఖండ కార్యవాహా ఆవుల కుమార్ జి, జిల్లా శారీరక్ ప్రముక్ కాముటం వినీత్, జిల్లా సేవా ప్రముక్ సంపత్ జి , నర్సింగ్ జి పాల్గొన్నారు.

# ప్రజల ప్రయోజనాన్ని మరిచి కమిషన్ల కక్కుర్తితో కొనసాగిన బిఆర్ఎస్ పాలన

### డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి

### తెలంగాణ ప్రజల పాలిట కాళేశ్వరం గుది బండగా మార్చింది బిఆర్ఎస్ కాదా?

### పులి ఆంజనేయులు గౌడ్




కరీంనగర్,ఆగస్టు 17(వాయిస్ టుడే): బిఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ చొప్పదండి నియోజకవర్గంలోని లక్ష్మీపూర్ గాయత్రి పంపు హౌస్ సందర్శనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీపై చేసిన విమర్శలను ఖండిస్తూ డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌథ్, కాంగ్రెస్ నేతలతో కలిసి పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పాలిట కాళేశ్వరం గుడిబండగా మార్చింది టిఆర్ఎస్ కాదా ఆ విషయం మాజీ ఎంపీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ కు తెలియదా అని పులి ఆంజనేయులు గౌడ్ మండిపడ్డారు. చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలం గాయత్రి పంప్ హౌస్ ను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తో కలిసి వినోద్ కుమార్ సందర్శించి కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేశారు, కంటికి కనిపించే గాయత్రి పంప్ హౌస్ నీరు మాత్రమే చూపించిన వినోద్ కుమార్ కు దానివల్ల తెలంగాణ ప్రజలపై ఎంత భారం పడుతుందో తెలియదా అని ప్రశ్నిస్తూ,కాగ్ నివేదిక ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం 81వేల 9వందల 11కోట్ల రూపాయలతో నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్ట్ అది పూర్తి అయ్యేసరికి ఒక లక్ష 47 వేల కోట్ల రూపాయల ఖర్చయిందని వినోద్ కుమార్ కి తెలియదా,కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన మోటర్లు ఆన్ చేస్తే ఒకరోజు మొత్తం తెలంగాణ ప్రజలు వినియోగించే విద్యుత్ వినియోగంతో సమానం అనే విషయం మర్చిపోయారా సంవత్సరానికి ?10,000, 600 కోట్ల రూపాయలు కేవలం విద్యుత్ వినియోగానికి ఖర్చవుతుంటే వినోద్ కుమార్ మేం ఏదో పెద్ద ఘనకార్యం చేశామని చెప్పుకుంటున్నారు. ఒక రైతు ఎకరానికి కాళేశ్వరం నీరు అందాలంటే 46వేల 632 రూపాయల ఖర్చు అవుతుంది అంటే తెలంగాణ రైతుల మీద ఎంత భారం పడుతుందో ఆయన అర్థం చేసుకోలేని స్థితిలో ఉన్నారు అని దుయ్య బట్టారు, డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఆధారంగా ఒక యూనిట్ ఖర్చుకి మూడు రూపాయలు అవుతుందని చెప్పి మీరు ప్రజలను మభ్య పెట్టారు కానీ వాస్తవానికి ఇప్పుడు చూస్తే ఆరు రూపాయల 42 పైసలు ఖర్చు అవుతున్న మాట నిజం కదా వినోద్ కుమార్ చెప్పాలని డిమాండ్ చేశారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు 6000 కోట్ల రూపాయలతో ఖర్చు చేస్తే నేషనల్ జియాలజికల్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ అక్కడ భూకంపం వచ్చే అవకాశం ఉందని హెచ్చరించినా కూడా కేవలం కమిషన్ల కోసం మాత్రమే హడావుడిగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరంని నిర్మించడం వల్లనే ఈరోజు కాళేశ్వరం పిల్లర్లు పగిలిపోయాయి.. అది చూసి రేవంత్ పంద్రాగస్టు వేదికగా వాళ్ల లోపాలని ఎత్తి చూపిస్తే భరించలేని టిఆర్ఎస్ నాయకులు గగోలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు.తమ అవినీతి వైఫల్యాలను కప్పి పుచ్చుకుంటూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తూ బిఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను,విమర్శలను తెలంగాణ ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదని బిఆర్ఎస్ కథ కంచికి చేరిందని అన్నారు.ఈ సమావేశంలో రామిడి రాజిరెడ్డి,వంగల విద్యాసాగర్, కంకణాల అనిల్ కుమార్,నూనె గోపాల్ రెడ్డి, నెల్లి నరేష్, సయ్యద్ జమాలుద్దీన్,ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# గొల్లకొండ కోటపై జెండా ఎగరేసిన బహుజన బిడ్డ సర్వాయి పాపన్న

మొగల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిన వీరుడు

సర్వాయి పాపన్న సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి

పాపన్నగౌడ్ కు ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్, ఆగస్టు 17(వాయిస్ టుడే): గొల్లకొండ కోటపై జెండాను ఎగరేసిన బహుజనుల ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. తన పోరాటాలతో మొగల్ చక్రవర్తుల వెన్నులో వణికి పుట్టించిన వీరుడని అభివర్ణించారు. సర్దార్ పాపన్న జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి కరీంనగర్ శివారులో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం సర్వాయి పాపన్న సేవలను కొనియాడుతూ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.సామాన్య కల్లుగీత కుటుంబంలో పుట్టి నాటి మొగల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిన అసామాన్యుడు, వెన్నుచూపని వీరుడు మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.గొల్లకొండ కోటపై జెండా ఎగరేసిన మొనగాడు, బహుజనుల ఆశాదీపం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఈరోజు ఆయనను స్మరించుకోవడం నాకెంతో సంతోషంగా ఉంది.సర్వాయి పాపన్న బడుగు,బలహీన,పేదల పాలిట ఆపద్బాంధవుడు.సమసమాజ స్థాపన సాధన కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన వీరుడు.మొగల్ చక్రవర్తులకే ముచ్చెమటలు పట్టించి గోల్కొండ ఖిల్లాపై జెండాను ఎగరేసిన కొదమ సింహం.అమ్మా!తాటిచెట్టు ఎక్కను.లొట్టి పట్టను.గోల్కొండ ఖిల్లాపై జెండాఎగరేయడమే నా జీవిత ఆశయం అని తల్లికి మాటిచ్చి అనుకున్నది సాధించిన మహా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న సర్వాయి పాపన్నకు ఆనాడు సిద్ధాంతాలు తెలియవు.ప్రపంచ విప్లవాల అధ్యయనం అసలే లేదు. ఉన్నత రాజరిక వంశ పారంపర్యం లేదు.అతి సామాన్య కల్లుగీత కుటుంబం పాపన్నది.కానీ ఆనాటి మొఘల్ చక్రవర్తుల నిరంకుశ పాలనను,స్థానిక జమిందారులు, జాగీర్ దారులు,దేశ్ ముఖ్ లు,భూస్వాముల దోపిడిని, దౌర్జన్యాలకు విసిగిపోయి ఎదిరించడానికి అతను చేసిన సాహసం ఎనలేనిది.ఒక్కనితో ప్రారంభమైన సర్దార్ పాపన్న పోరాటం సబ్బండ కులాల పీడిత ప్రజలను సమీకరించుకొని 12 వేల సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని,గెరిల్లా పోరాటాలు చేస్తూ తన స్వస్థలం ఖిలాషాపూర్ రాజధానిగా పాలన సాగించాడు. ఛత్రపతి శివాజీ మహరాజ్, సర్దార్ సర్వాయి పాపన్న దాదాపు సమకాలీనులే.ఇద్దరూ సామాన్య కుటుంబంలో పుట్టినోళ్లే.మొఘల్ చక్రవర్తులను ఎదిరించి రాజ్యాలను స్వాధీనం చేసుకున్న వాళ్లే.కానీ ఛత్రపతి శివాజీకి దేశ చరిత్రలో దక్కిన స్థానం సర్దార్ సర్వాయి పాపన్నకు దక్కకపోవడం బాధాకరం.తాడిత, పీడిత ప్రజల కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టి రాజ్యస్థాపన చేసిన సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను ప్రతి ఒక్కరూ స్మరించకపోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పర్శరాములు గౌడ్,జిల్లా అధ్యక్షులు బుర్ర పర్శరాములు గౌడ్,గణగోని సత్పన్న గౌడ్,పడాల రమేశ్ గౌడ్,బుర్ర కనకయ్య గౌడ్, పతంగి అనిల్ గౌడ్, మంజూ సంపత్ గౌడ్,ముంజ ప్రశాంత్ గౌడ్,బత్తిని కన్నయ్యగౌడ్,శ్రీనివాస్ గౌడ్, రమేశ్ గౌడ్, బత్తిని రాజేశ్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి పౌరాణిక జానపద సాంస్కృతి జాతర

## కోలాట బృందాలు కళాకారులు హాజరై విజయవంతం చేసిన కళా బృందాలు

..కళలకు కానాచి మన హుస్నాబాద్ ప్రాంతం కావాలని

కళాకారులకు పిలుపునిచ్చిన జిల్లా గ్రంధాలయ చైర్మన్ కెడం లింగమూర్తి



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 18 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ మరియు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి కళాకారుల పౌరాణిక జానపద సాంస్కృతి జాతర మహిళా కోలాట బృందాలు నేడు హుస్నాబాద్ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనం లో కార్యక్రమాలు ఏర్పాటు సభ అధ్యక్షులుగా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కెడం లింగమూర్తి హాజీరై కళాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ కళలకు కానాచి మన హుస్నాబాద్ ప్రాంతం కావాలని ఆయన కళాకారులకు పిలుపునిచ్చారు కళ పట్ల కళాకారుల ప్రదర్శన ఎంత గొప్పగా ఉందని వారు పేర్కొన్నారు మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత అందరి పైన ఉందని వారు పేర్కొన్నారు జనం నుండి వచ్చిందే జానపదం పల్లె సిద్ధులు మన పౌరాణిక డ్రామాలు మహిళా కోలాట బృందాలు జానపదమే ప్రాణపదమని వారు కళాకారులతో అన్నారు వీటిని భావితరాల అందించేందుకు కృషి చేద్దామని కళాకారులకు పిలుపునిచ్చారు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి చెంగపల్లి వెంకట నరసయ్య కళ లు ఆజరామురమణి అన్నారు భారతీయ కలలకు ఎంతో ప్రాధాన్యం ఉందని వారు పేర్కొన్నారు కళలతో మానసిక ఉల్లాస ఉంటుందని ఆమె అన్నారు కళాకారులకు కలలకు ఎంతోమంది ఉన్నారని అన్నారు హుస్నాబాద్ నియోజవర్గ స్థాయిలో పౌరాణిక జానపద సంస్కృతి జాతర ఘనంగా జరగడం ఆనందదాయకమని వారు అన్నారు జానపద పరిశోధకులు డాక్టర్ గంపల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ సహజంగా ఏర్పడిన కలలే జానపదాలు వాటిని ప్రదర్శించి ప్రతిబింబ చేయడమే నేటి మన మన హుస్నాబాద్ నియోజకవర్గ పౌరాణిక జానపద సాంస్కృతిక జాతర ప్రధాన ఉద్దేశం అని వారు పేర్కొన్నారు మన హుస్నాబాద్ ప్రాంతంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ పౌరాణికం కళాకారుల పట్ల మహిళా కోలాట బృందాల కోసం పట్ల సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ కృషి ఆనందదాయకమని వారు పేర్కొన్నారు అశేష అనుభవం అప్రమైన కళా నైపుణ్యము ప్రదర్శించే ఈ మహా జాతరకు వచ్చిన కళాకారులకు అభినందనలు తెలియజేశారు ఈ కళలను సంరక్షించి భావితరాలకు అందించడమే నేటి యువత పైన ఉందని వారు పేర్కొన్నారు ఇంత అద్భుతంగా ప్రదర్శించిన కళాకారులను అభినందించారు సంకల్ప స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ మాట్లాడుతూ తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సహకారంతో కళాకారులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఆయన తెలిపారు తదనంతరం కళా ప్రదర్శన చేసిన కళాకారులకు అతిథులచేతల మీదిగా సర్టిఫికెట్లు అందించడంజరిగింది సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ అతిథులకు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బైరి చంద్రశేఖర్ రాజకుమార్ పరుశురాములు కోలాటం మాస్టర్ తాళ్ల పెల్లి సంధ్య కోలాట నృత్యాలు అబ్బురపరిచాయి సంకల్ప సంస్థ సభ్యులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు



## బంజారా భూములు కబ్జాకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలి

బడా రాజకీయ నాయకుల నుండి బంజారా భూమి రక్షించాలని గ్రామస్తుల వినతి

వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 18 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మోత్కులపల్లి పెద్ద తండా ఏర్పాటయి దాదాపుగా 200 నుంచి 300 సంవత్సరాలు పూర్తయినది అప్పటి పెద్దలు నాయకులు కలిసి మెలసి ఒక విచారణ చేపట్టి అప్పటినుండి నేటి రోజు వరకు మన కుల దేవతలైన సీత్ల భవాని మన ఆరాధ దైవం మనకు ఎలాంటి అనారోగ్య పరిస్థితులు వచ్చిన పశువులకు వచ్చిన చిన్న పిల్లలకు వచ్చిన ప్రతి కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా మన కులదైవమైన మన తల్లి సీత్ల భవాని ని తలుచుకుంటూ జీవించుకుంటూ ముందుకెళ్తాం ఇది మన యొక్క బంజారాల సంస్కృతి ఇట్టి సీత్ల భవానిని ఏర్పాటు చేసుకున్న స్థలాన్ని మన పెద్దలందరూ పూర్వం నుంచి ఎవరు కూడా స్వాధీన పరచకుండా ఎవరికి ఎలాంటి హక్కులు లేకుండా కాపాడుతూ వచ్చి మనకు అప్పగించడం జరిగింది ఇట్టి స్థలాన్ని కాపాడుకోవాల్సిన మనమే ఈరోజు దున్నుకొని అందులో విత్తనాలు వేసుకోవడం జరుగుతోంది ఇట్టి విషయాన్ని మనం అందరం విచారించి రేపు రేపటి తరాన్ని ఇట్టి స్థలాన్ని కాపాడి వారి చేతిలో పెట్టవలసిన బాధ్యత మన అందరికి ఉన్నది దయచేసి తండ నాయకులు, ఉద్యోగస్తులు, వివిధ పార్టీ నాయకులు, సమాజ సేవకులు, నేటి బాలలు రేపటి పౌరులు, ప్రతి మహిళ, ప్రతి యువ నాయకులు మిత్రులందరికీ మనవి గమనించి పరిశీలించగలరని మన తండా సంస్కృతి ఎటువైపు వెళుతుంది ఒక పెగ్గు మందు కే బానిసలైదామా తండ గురించి మాట్లాడే నాధుడే లేడా మన తండాను కాపాడే బాధ్యత మన పైన లేదా మనం ఎవరి కోసం రాజకీయం చేస్తున్నాము ఇంత చదువులు చదివి ఎవరిని అభివృద్ధి చేస్తున్నాం ఇది కాదు మన బంజారా సంస్కృతి ఒకరికి సహాయం చేయడం స్థలం లేని చోట స్థలం ఏర్పాటు చేయడం దేవుళ్లను పూజించడం ఆపదలోన వారిని ఆదరించడం ఆదరించడం మన సంస్కృతిని మనం కాపాడుకోవాలి అయితే ఎన్నో సంవత్సరాల నుంచి బంజారా సాంప్రదాయంలో ఉన్న భూమి కొంతమంది స్వార్థ రాజకీయ ప్రతిపక్ష నాయకులు ఆ భూమిని కబ్జా చేశారని కొంతమంది గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ప్రభుత్వ అధికారులు మరియు గ్రామంలో అందరూ కలిసి బంజారా భూములు కబ్జా కాకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు అయితే గ్రామ ప్రజల ఆరాధ్య దైవంగా కొనసాగుతున్న దేవతల యొక్క భూమిని కబ్జాకు గురికావడం పట్ల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా అధికారులు రాజకీయ నాయకులు బంజారాల భూమిపట్ల చొరవ చూపి సంస్కృతి సాంప్రదాయం రక్షించి ఆ భూమిని కబ్జాకు గురికాకుండా కాపాడాలని మోత్కుపల్లి పెద్ద తండ ప్రజలు కోరుకుంటున్నారు అయితే ఇలాంటి భూములు కబ్జా చేయడం వలన రేపటి మన తరం ఎటువైపు ప్రయాణం అవుతుందో అని సంస్కృతి సాంప్రదాయాలను రేపటి తరం మర్చిపోతారు అని ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి ఈ సమస్య పరిష్కారం దిశగా పయనించాలని కోరుకుందాం

## చలకుర్తి చిన్నారుల ఖాతాలో మరొక అంతర్జాతీయ పతాకాలు



నాగార్జునసాగర్ ఆగస్టు 17: హైదరాబాద్ లో ఆదివారం నిర్వహించిన ఇండో నేపాల్ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్షిప్ నందు పాతనబోయిన విహాస్ కటా విభాగంలో మొదటి స్థానం సాధించి బంగారు పతకం మరియు పాతనబోయిన సుదీక్ష రెండో స్థానం సాధించి వెండి పతకం సాధించారు . ఇట్టి టోర్నమెంట్ నందు ఇండియా మరియు నేపాల్ ఇరదేశాలకు చెందిన పలువురు కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు . క్రీడల పట్ల ఆసక్తితో టోర్నమెంట్ ఏదైనా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న ప్రతి టోర్నమెంట్లో బంగారు పతకాలు సాధిస్తూ అక్క తమ్ముళ్లు ఇరువురు తిరుగులేని మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులుగా చిన్నతనంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తూ ఉన్నారు. గతంలో ఊటీ నందు వైజాగ్ నందు హైదరాబాద్ నందు జరిగిన పలు అంతర్జాతీయ టోర్నమెంట్లలో బంగారు పతకాలు సాధించి పలువురి ప్రముఖుల ప్రశంసలు పొందారు.

# అటహాసంగా గన్నవరం ఏఎంసి పాలకవర్గ ప్రమాణస్వీకారం

కష్టపడి పనిచేసిన వారికి పదవులు

ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



(కృష్ణా జిల్లా ప్రతినిధి) గన్నవరం : గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం అట్టహసంగా జరిగింది. ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు (నరసయ్య), ఉపాధ్యక్షులు కొండేటి వెంకటేశ్వరావు ఇతర పాలకవర్గ సభ్యులతో ఆదివారం ఉదయం గన్నవరం మార్కెట్ యార్డ్ లో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో టీడీపీ నాయకులు బచ్చుల బోసు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడిన వారికి కులమతాలకు అతీతంగా పదవులు ఇస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గం లోని పార్టీ పదవుల్లో ఎక్కువ శాతం బీసీ, ఎస్సీ,ఎస్టీ,సామాజిక వర్గాలకు ఇచ్చిన సంగతి గుర్తు చేశారు. అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి పదవులు లభిస్తాయని ఇందుకు మార్కెట్ కమిటీ పాలక వర్గం ఉదాహరణ అని పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు వద్రణం హరిబాబు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో అరాచక శక్తులు ఎదుర్కొని పార్టీ కోసం పనిచేసిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా పార్టీ కోసం పనిచేసిన వారికి పార్టీ పరంగాను నామినేటెడ్ పోస్టుల్లోనూ సముచిత స్థానం కల్పిస్తున్నట్లు తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు మంచిని ఆదరించి చెడ్డ వ్యక్తుల దూరంగా పెడతారని చెప్పారు ఏఎంసి చైర్మన్ గా నరసయ్య అన్ని విధాలా అర్హుడని పేర్కొన్నారు. ఆయన ఇంటిపై దాడి చేసి కార్లు ధ్వంసం చేసినా వెనుకడుగు వేయకుండా గత ఎన్నికల్లో అరాచక శక్తులకు ఎదురు నిలిచి పోరాటం చేశారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి బాలవర్ధనరావు మాట్లాడుతూ నూతన పాలకవర్గం రైతులకు చేదోడువాదోడుగా ఉండాలని సూచించారు. ఆరుగాలా కష్టపడిన రైతుకు గిట్టుబాటు ధరకు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నూతన పాలకవర్గం ప్రస్తుతం రూ. 6.5 కోట్ల ఆదాయాన్ని సంవత్సర కాలంలో 8.30 కోట్లకి పెంచేలా పనిచేయాలని, టీడీపీని మరింత పటిష్టం చేసేందుకు కృషి చేయాలని కోరారు. గన్నవరం నియోజకవర్గంలో జనసేన, టిడిపి వేరు కాదని రెండు పార్టీలు ఒక్కటిగా కలిసి ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. 2019 ఎన్నికల్లో తాను వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ఇదే గూడవల్లి నరసయ్య, బొప్పన హరికృష్ణ తదితరులు, తన ఓటమికి ఎంతగానో కృషి చేశారని వారిద్దరి వల్లే తాను ఓటమి చెందానని తెలిపారు. 2024 ఎన్నికల్లో అంతకన్నా రెట్టించిన ఉత్సాహంతో తనను గెలిపించేందుకు పనిచేశారని, నరసయ్యను పార్టీ మారాలని వైసిపి నాయకులు ఎంత ఇబ్బంది పెట్టినా వేరవక టిడిపికి పనిచేశారని గుర్తు చేశారు. పులివెందుల కన్నా దారుణంగా ఉన్న గన్నవరం నియోజకవర్గంలో అరాచక శక్తులను అడ్డుకొని గన్నవరంలో విజయాన్ని కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా యార్లగడ్డ ధన్యవాదాలు తెలిపారు. నరసయ్యకు పదవి రావటానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షులు మాధవ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. గన్నవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, టిడిపి నాయకులు బచ్చుల బోస్ లకు రాష్ట్ర స్థాయిలో పదవులు ఇవ్వాలని ఇప్పటికే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల కు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. టిడిపికి కంచుకోటగా ఉన్న గన్నవరం నియోజకవర్గంలో పార్టీని మరింత ప్రతిష్టపరిచేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గన్నవరం నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ తెలిపారు. నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు ఇప్పటికే 7వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు వివరించారు రానున్న నాలుగేళ్ల కాలంలో గన్నవరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడతానని యార్లగడ్డ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్, బిజెపి రైతు మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, ఏఎంసీ మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాద్, టీడీపీ నాయకులు చిరుమామిళ్ల సూర్యం, ఆళ్ల గోపాలకృష్ణ, దొంతు చిన్న, గూడపాటి తులసిమోహన్, దయాల రాజేశ్వరరావు, గొడ్డళ్ల చిన్నరామారావు,వేములపల్లి శ్రీనివాసరావు, మూల్పూరి సాయి కళ్యాణి, కలపాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. పాలకవర్గ చైర్మన్ నరసయ్యతోపాటు వివిధ ప్రాంతాల నుంచి పాలకవర్గ సభ్యులు ర్యాలీగా గన్నవరం చేరుకున్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన యార్లగడ్డకు నాయకులు కార్యకర్తలు గజమాలలతో స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున హాజరైన నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చుతూ పండుగ వాతావరణంలో పాలకవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. కాగా యార్లగడ్డ వైరల్ జ్వరంతో బాధపడుతూనే చేతికి కాన్యులాతో ప్రమాణ స్వీకారానికి హాజరు కావడం గమనార్హం.



## నాగార్జునసాగర్ లో పర్యాటకుల సందడి
## 22 గేట్ల ద్వారా నీటి విడుదల

నాగార్జునసాగర్ ఆగస్టు 17 వాయిస్ టుడే ప్రతినిధి : అంతర్జాతీయ పర్యాట కేంద్రమైన నాగార్జునసాగర్ లో ఆదివారము పర్యాటకుల సందడి నెలకొంది. ఆదివారము నాగార్జునసాగర్ డ్యాం కొత్త బ్రిడ్జి విద్యుత్ కేంద్రం లాంచి స్టేషన్ బుధవనం , అనుపు, ఎత్తిపోతల జలపాతం వద్ద పర్యాటకుల సందడి నెలకొంది . నాగార్జునసాగర్ జలాశయం కు ఎగువనున్న శ్రీశైలం జలాశయం నుండి భారీ భర్త ప్రవాహం వస్తుందని తో 22 గేట్లును ఎత్తి నీటిని దిగకు విడుదల చేస్తున్నారు కృష్ణమ్మ అందాలను వీక్షించడానికి పర్యాటకులు భారీగానే వస్తున్నారు వరుస సెలవు దినాలు రావడంతోటి నాగార్జునసాగర్ వీక్షించే పర్యాటరు కూడా ఎక్కువగానే వస్తున్నారు కృష్ణమ్మ అందాలను వీక్షించి ఆ అందమైన దృశ్యాలను తమ సెల్ ఫోన్ లో బంధించుకుంటున్నారు. నాగార్జునసాగర్ పర్యాటకం రాకతో ఇక్కడ ఉన్న అతిథి గృహాలు హొటల్స్ చిరు వ్యాపారులకు మంచి గిరాకీ నెలకొంది. నాగార్జునసాగర్ జలాశయం కు ఏడాది ముందుగానే వర్త ప్రవాహం రావడంతోటి జులై చివరి వారంలోని క్రస్ట్ గేట్లను తెరిచి నీటి విడుదల ప్రారంభించారు మధ్యలో కొంత వర్త ప్రవాహం తగ్గినప్పుడు గేట్లు మూసివేసిన గత ఆదివారం నుండి గేట్ల నుండి నీటి విడుదల కొనసాగుతూనే ఉంది. కృష్ణమ్మ అందాలని విశించడానికి పర్యాటకులు కూడా పెద్ద సంఖ్యలోనే తరలివస్తున్నారు.



## సిపిఎం పోరుబాటను జయప్రదం చేయాలి
## మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట : ఆగస్టు17( వాయిస్ టుడే ప్రతినిధి) జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 20 నుండి స్థానిక సంస్థలపై సిపిఎం నిర్వహించే పోరుబాట విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ సూర్యాపేట రూరల్, త్రీ టౌన్ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో సమస్యలు పేరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే బీసీ రిజర్వేషన్లు అమలు చేసి గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న ఇచ్చిన వాగ్దానం నేటికి అమలు కాలేదు అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి చిట్లంకి యాదగిరి, సిపిఎం రూరల్ మండల కార్యదర్శి మే రెడ్డి కృష్ణారెడ్డి, మండల కమిటీ సభ్యులు నారాయణ వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనకై 25న
## ఇంద్ర పార్క్‌లో ఆర్. కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష

మిర్యాలగూడ ఆగస్టు 17 (వాయిస్ టుడే ): బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు అమ్మలకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే కార్యక్రమంలో భాగంగా ఈనెల 25న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఇంద్ర పార్క్ లో సత్యాగ్రహ దీక్ష కు మద్దతుగా బీసీలు హైదరాబాద్ కి తరలిరావాలని కోరుతూ.మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం నాయకులతో కలిసి మాట్లాడుతున్న బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లపై అన్ని రాజకీయ పార్టీ లు నిత్యం బీసీ జపం చేస్తూ బీసీలపై కపట ప్రేమ చూపుతూ రాజకీయ పార్టీలు పబ్బం గడుపుతున్నారని ఆయన అన్నారు రాజకీయ పార్టీలకు బీసీలపై ప్రేమ ఉంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ బీసీలకు అవకాశం ఇస్తారో వేచి చూడాలని ఆయన అన్నారు బీసీలను ఓటు బ్యాంకు గానే చూస్తున్న రాజకీయ పార్టీలకు బీసీలే ఒక రాజకీయ శక్తిగా ఎదిగే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు కాబట్టి ఆర్ .కృష్ణయ్య నిత్యం బీసీల కోసం 50 సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు ధర్నాలు రాస్తారోకాలు చేసి 70 సంవత్సరాల వయసులో కూడా బీసీల కోసం దీక్ష కు పూనుకున్నందుకు బీసీలంతా మద్దతుగా 25న ఊరుకో బండితో హైదరాబాద్ ఇంద్ర పార్క్ లో జరిగే సత్యాగ్రహ దీక్షకు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో.. చిలకల మురళి యాదవ్, గంగాధర్, రాయంచు నరసింహ, నరేష్, సతీష్ ,వెంకట్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు
## జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-17 వాయిస్ టుడే: సుల్తానాబాద్ జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాల విద్యార్థిని ఎస్ సాత్విక పదిహేను సంవత్సరాల విభాగంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పిడి వెంకటేష్ తెలిపారు. శనివారం రామగుండం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి సోమవారం హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. దివాకర్,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు..

# పోలవరం నిర్వాసితుల పక్షాన పోరాడతాం..





### సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం ఎ బేబీ

భద్రాచలం, ఆగస్టు 17 (వాయిస్ టు డే) పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల కోసం ప్రభుత్వం నిర్మిస్తున్న కాలనీలు చాలా దయనీయం గా ఉన్నాయని, నిర్వాసితుల పట్ల కనీస మానవత్వం కూడా పాటించడం లేదని సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం ఎ బేబీ ఆవేదన వ్యక్తం చేసారు. రాజ్యసభ లో సిపిఎం ఫ్లోర్ లీడర్ జాన్ బ్రిట్టాస్ తో కలిసి ఎం. ఎ. బేబీ రెండు రోజుల పాటు పోలవరం ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. నిర్వాసితులతో చర్చించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిర్వాసితుల కోసం నిర్మిస్తున్న ఇండ్ల కాలనీల ను పరిశీలించారు. నిర్వాసితులు తమ ఆవేదన వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భం గా వారికి ధైర్యం చెపుతూ నిర్వాసితుల పక్షాన తాము పోరాడతామని, అన్ని విధాల అండగా ఉంటామని బేబీ హామీ ఇచ్చారు. నిర్వాసితుల సమస్యలను రాజ్యసభ లో ప్రస్తావిస్తానని ఎంపీ జాన్ బ్రిట్టాస్ తెలిపారు.

పర్యటన లో భాగం గా ఆదివారం చింతూరు, వి ఆర్ పురం, ఎటపాక మండలాల్లో సిపిఎం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సభల్లో వారు మాట్లాడుతూ

పోలవరం నిర్వాసితుల సమస్యలను జాతీయ స్థాయిలో చర్చనీయాంశం చేస్తామని అన్నారు. వేల కోట్లతో రాజధాని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్న చంద్రబాబు పోలవరం నిర్వాసితుల సమస్యలను ఎందుకు పరిష్కరించుట లేదని ఎం ఎ బేబి ప్రశ్నించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని తెలుగుదేశం, గత వైసిపి ప్రభుత్వం మూడు ప్రభుత్వాలు నిర్వాసితులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యే అన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పోలవరం నిర్వాసితులకు గౌరవప్రదమైన జీవితం కల్పించేందుకు, మెరుగైన మౌలిక వసతులతో కూడిన కాలనీలో నిర్మించాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉందన్నారు. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితిలో పూర్తి భిన్నంగా ఉన్నాయని వివరించారు. గడిచిన రెండు రోజులు పర్యటనలు పలు కాలనీ సందర్శించి పోలవరం నిర్వాసితులతో మాట్లాడామని ఎక్కడ చూసినా నాసిరకం నిర్మాణాలే దర్శనమిచ్చాయన్నారు. నిర్మాణాలు పూర్తి చేసి మూడు నాలుగు ఏళ్ళు గడవక ముందే స్లాబులు నుంచి వర్షం నీరు కారణంతో బరకాలు కట్టుకుని ప్రజలు కాపురాలు ఉంటున్నారని తెలిపారు. అటువంటి గృహాలు గుడిసెలు తలపిస్తున్నాయని మండిపడ్డారు. జాతీయ ప్రాజెక్టు పోలవరం నిర్మాణానికి 55 వేల కోట్లతో డిపిఆర్ రూపొందించగా కేంద్ర ప్రభుత్వం కేవలం 2200 కోట్లు మాత్రమే విడుదల చేసిందని, ఆ విడుదల చేసిన నిధులలో గత ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు పునరావాసానికి కేవలం 7000 కోట్లు మాత్రమే ఖర్చు చేసేయ్ అన్నారు. ఈ ఖర్చు చేసే నిధులలోను అత్యధిక భాగం రాజకీయ పెద్దలు, అధికారులు, కాంట్రాక్టర్లు కొమ్మక్కొయ్యి లూటీ చేసినట్లు స్పష్టమవుతుందని అన్నారు. తక్షణమే దీనిపై విచారణ జరిపి అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు నైపుణ్య శిక్షణ కల్పించి ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు కనీసం ఉపాధి పనులైన అన్ని గ్రామాల్లో కల్పించాలని కోరారు. అదేవిధంగా పోలవరం, ఇతర పనులలో నిర్వాసితుల కుటుంబాలకి ఉద్యోగం కల్పించాలని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకి భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ఎకరాకు 20 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.సిపిఎం రాష్ట్ర కమిటీ ఇప్పటికే పోలవరం నిర్వాసితుల సమస్యలను గుర్తించి పోరాటాల నిర్వహిస్తుందని, రాబోయే రోజుల్లో ఈ ఉద్యమం మరింత తీవ్రతరం చేయాలని సూచించారు. రాజ్యసభ సభ్యులు ఫ్లోర్ లీడర్ జాన్ బ్రెట్టాస్ మాట్లాడుతూ పోలవరం నిర్వాసిత కాలనీలు సందర్శించి నిర్ఘాంత పోయానని తెలిపారు. కనీస మౌలిక వసతులు కల్పించలేదని వివరించారు. పోలవరం నిర్వాసితుల సమస్య తీవ్రస్థాయిలో ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న తెలుగుదేశం, వైసిపి ఎంపీలు రాజ్యసభ సభ్యులు పార్లమెంటులో ఎందుకు ప్రశ్నించర లేదని నిలదీశారు. కేరళలో నిర్మించిన పునరావాస కాలనీలలో విద్యా వైద్యం రవాణా సౌకర్యాలతో పాటు కాలనీలో నివసించే ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పించామని వివరించారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి, నీళ్లు నిలిపి పోలవరం నిర్వాసితులను అనివార్యంగా వెళ్లగొట్టేందుకు చేస్తున్న కుట్ర పొమ్మనకుండా పొగబెట్టిన చందంగా ఉందని మండిపడ్డారు. ఇటువంటి కుట్రలను సిపిఎం అనుమతించబోదని హెచ్చరించారు. పోలవరం నిర్వాసితుల పక్షాన సిపిఎం పోరాడుతుందని తెలిపారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కే లోకనాథం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి పోలవరం రెండు కళ్ళంటూ చేస్తున్న ప్రకటనలను గుర్తు చేశారు. అయితే పోలవరం అంటే ప్రాజెక్టు మాత్రమే కాదని, ఆ ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు పునరావాసం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. వి ఆర్ పురం మండలం రామవరం లో అధికార యంత్రాంగం వేసిన కాంటూరు కాకి లెక్కలకు ఒక ఉదాహరణ అని చెప్పొచ్చు అన్నారు. ఈ గ్రామంలో 279 గృహాలు ఉంటే రోడ్డుకు ఒకవైపు ఉన్న 166 గృహాలు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారని వివరించారు. రోడ్డుకు మరోవైపు ముంపు ఉండదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాసు, బి.బలరాం, నాయకులు మర్లపాటి నాగేశ్వరరావు, లోతా రామారావు, మాట్ల వాణిశ్రీ, పల్లపు వెంకట్, సున్నం రాజులు, పులి సంతోష్, సీసం సురేష్, ఎం పి పి కారం లక్ష్మి పాల్గొన్నారు.



## గన్నవరంలో ఘనంగా ఎపియుడబ్ల్యుజె ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

(కృష్ణా జిల్లా ప్రతినిధి):గన్నవరం : రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏపీయూడబ్ల్యూజే పని చేస్తుందని యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గన్నవరం బుద్దవరం రోడ్లోని ఏపీయూడబ్ల్యూజే కార్యాలయం వద్ద ఆదివారం ఉదయం యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. సీనియర్ జర్నలిస్టులు మున్నంగి నిరీక్షణరావు, ధనియాల అప్పారావులకు శాలువాలు కప్పి, పుష్ప గుచ్ఛాలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ 1957 వ సంవత్సరం మానికొండ చలపతిరావు ఏర్పాటుచేసిన యూనియన్ అంచలంచెలగా ఎదుగుతూ నేడు 13 వేలకు పైగా సభ్యత్వాలతో రాష్ట్రంలోనే అతిపెద్ద యూనియన్ గా అవతరించిందన్నారు. నేడు రాష్ట్రంలో జర్నలిస్టులకు అందుతున్న వివిధ పథకాలు యూనియన్ కృషి ఫలితంగానే వచ్చాయని వివరించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను రాష్ట్ర అసెంబ్లీల ప్రస్తావించి క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుకు కృషి చేసిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల కొత్త అక్రిడిటేషన్లు వెంటనే ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కోడూరు రామకృష్ణ, కలపాల కరుణాకర్, బడుగు గౌరీ శంకర్, చింతా రాంబాబు, దాసరి చెంచు కృష్ణ, రామెళ్ళ శివరాంబాబు, అవ్వారు గోవిందరాజులు, చాగంటిపాటి వెంకటేశ్వరరావు, అక్కినేని శ్రీనివాస ప్రణీంద్ర, పల్లెపు అంకమ్మ బాబు, మలిశెట్టి సుబ్రహ్మణ్యం, కొమ్మూరి పవన్, కాళి కిరణ్, నూకల శ్రీకాంత్, రేమల్లి రాజేష్, చాగంటిపాటి వెంకటేశ్వరరావు, సుంకర మహేష్, నల్లగంచు రామకృష్ణ, కోటేశ్వరరావు, ప్రసన్న, ఎస్కె.రహీమ్, వల్లూరి శ్రావణ్ కుమార్, సుధీర్, అబ్బురి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి ఇండియన్ గ్యాస్ గోదాంలో చోరీ
## 7,000 నగదు ఎత్తుకెళ్లిన దుండగులు



వాయిస్ టుడే ప్రతినిధి, చందుర్తి/రాజన్న సిరిసిల్ల జిల్లా: చందుర్తి మండల కేంద్రంలో గల దీక్షిత్ ఇండియన్ గ్యాస్ గోదాంలో చోరీ జరిగింది. ఈ ఘటన ఆదివారం ఉదయం వెలుగు చూసింది. గోదాం యజమాని ఆగస్టు 16 సాయంత్రం గోదాంను తాళం వేసి ఇంటికి వెళ్లగా నేడు ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో తిరిగి వచ్చి చూడగా, ఆఫీస్ రూమ్ గోడకు రంధ్రం చేసి లోపలికి చొరబడిన దుండగులు, రికార్డులను చెల్లాచెదురుగా విసిరివేయడంతో పాటు, లోపల ఉన్న 7,000 నగదును ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై స్పందించిన చందుర్తి ఎస్ఐ జె. రమేష్ మాట్లాడుతూ, సంఘటన స్థలాన్ని పరిశీలించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. అలాగే వేలిముద్ర నిపుణులు మరియు క్లూస్‌టీమ్‌ను రంగంలోకి దింపి ఆధారాలు సేకరిస్తున్నట్టు చెప్పారు. ఘటనాస్థలంలోని సీసీ టీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తూ, దుండగుల తమిడి కోసం ప్రత్యేక బృందాలతో విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన శంకర్‌పల్లి మండల బిజెపి మహిళ అధ్యక్షురాలు లీలావతి భయానంద్

చేవెళ్ల...ఆగస్టు17(వాయిస్ టుడే)రంగారెడ్డి జిల్లా బిజెపి మండల అధ్యక్షుల ప్రశిక్షణా శిబిరం శంషాబాద్ లో జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ శిక్షణ శిబిరానికి శంకర్‌పల్లి మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్ హాజరయ్యారు. అనంతరం శిబిరానికి హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని లీలావతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లీలావతి మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కేంద్ర మంత్రి సూచించినట్టు తెలియజేశారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్, సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, జిల్లా దిశ కమిటీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం

## సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

## దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్

## రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



భూపాలపల్లి, ఆగస్టు 17: జర్నలిస్టుల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని, పాలకుల వైఖరిని ఐక్యంగా ప్రతిఘటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ జర్నలిస్టు యూనియన్ లకు చెందిన నాయకులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. వారందరికీ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు. అదేవిధంగా అంతకుముందు సభ్యత్వం తీసుకున్న ఫెడరేషన్ సభ్యులకు ఫెడరేషన్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం తగదన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా...జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, మండల స్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తొమ్మిదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టులకు అన్యాయం చేశాయని విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగపడాల్సిన మీడియా అకాడమీని ఒక యూనియన్ తమ జేబు సంస్థగా మార్చుకున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందో, ఏం మేలు చేశారో పాలకులు, ఆ రెండు జర్నలిస్టు సంఘాలు చెప్పాలని అన్నారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ, జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇండ్ల స్థలాల విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయమే ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతుందని, రాష్ట్రంలో చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని గుర్తించిన జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున సంఘంలో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభలకు సిద్ధమవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపాల్, పంతాటి రవీందర్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి సాదిక్, తదితరులు పాల్గొని మాట్లాడారు. టీడబ్ల్యూజేఎఫ్ లో చేరిన వివిధ పత్రికలు, న్యూస్ చానళ్ళ జిల్లా రిపోర్టర్లు, ఆర్సీ ఇన్చార్జీలను ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బండారి రాజు, పెండ్యాల రంజిత్ కుమార్, బత్తుల మహేష్, సల్పల తిరుపతి, మార్క మురళి, తిరుపతి, చారి, రాజు, రాజేందర్, సమ్మయ్య, సూర్య నారాయణ పాల్గొన్నారు.

# వేములవాడ బాలానగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల గడప పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ /రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ పట్టణంలోని బాలానగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల కడప పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఈ పూజలో పాల్గొని, లబ్ధిదారులకు చీర సారెను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల స్వంత ఇంటి కలను నెరవేర్చే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక మహాయజ్ఞంలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసపోయారని, కానీ నేడు ప్రతి అర్హుడికీ నిజంగా ఒక స్థిర నివాసం కలిగేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం వేములవాడ నియోజకవర్గం వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని, పట్టణం నుంచి గ్రామాల దాకా పండుగ వాతావరణం నెలకొన్నదని తెలిపారు. ఇప్పటికే చాలా లబ్ధిదారుల ఇళ్లకు బేస్మెంట్ పనులు పూర్తవగా, కొందరి ఇళ్లు స్లాబ్ దశలో ఉన్నాయని, వారి ఖాతాల్లో నిధులు నేరుగా జమ అవుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ పట్టాల పంపిణీ సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం, నియోజకవర్గం అంతటా ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి చీరె సారె అందజేస్తున్నట్టు చెప్పారు. లబ్ధిదారుల కళ్లలో కనిపిస్తున్న ఆనందాన్ని చూశాక, ఎంత ధనం పెట్టినా ఆ సంతోషాన్ని కొనలేమని పేర్కొన్నారు. ఒకనాడు గుడిసెల్లో, రేకుల షెడ్లలో నివసించిన ప్రజలు, నేడు తమకు ఇంటి మంజూరైనందుకు గర్వంగా భావిస్తున్నారని చెప్పారు. నాడు ఇందిరమ్మ ఇంటి రూపంలో ప్రజలకు ఆశను అందించిన విధంగా, నేడు మళ్లీ అదే స్థాయిలో ఆదరణ లభిస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ముఖ్య లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతోంది. నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ, తెలంగాణను దేశానికి ఒక రోల్ మోడల్‌గా నిలిపిందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు.

# డా. బి. ఆర్. అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న జూపల్లి తిరుమల్ రావు



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఆగస్టు-17 వాయిస్ టుడే: సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్, కింగ్ కోటిలో ఉన్న తెలంగాణ సరస్వతి పరిషత్ లో జాతీయ చైర్మన్ డా, కొప్పుల విజయ్ కుమార్ సమక్షం లో ఘనంగా డెబ్బై తొమ్మిదవ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ అడ్వకేట్, ల్యాండ్ ఎక్స్పర్ట్ , తెలంగాణ అగ్రికల్చర్, ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ సభ్యులు యం. సునీల్ కుమార్ భూమి , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మత్తయ్య , దళితరత్న యస్. రాజు, ప్రముఖ సైకాలజిస్ట్ హిప్నో థెరపిస్ట్ డా. హిప్నో పద్మ కమలాకర్, తెలంగాణ హైకోర్టు ప్రముఖ అడ్వకేట్ కడారి రమేష్ చేతుల మీదుగా సౌత్ ఇండియా చైర్మన్ డా. జూపల్లి తిరుమల రావు ఎంతో ప్రతిష్టాత్మకమైన డా. బి. ఆర్. అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్బంగా తిరుమల రావు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కోసం మానవత్వానికి ప్రతిక గా తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా అందరికీ మార్గదర్శకంగా ఉంటున్న డా కొప్పుల విజయ్ కుమార్ అడుగుజాడల్లో నేడు కొన్ని వేలమంది నడవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజం లో రేపటి వెలుగుల కోసం డా. కొప్పుల విజయ్ కుమార్ ఒక అడుగు ముందుకు వేస్తే వారి వెనుక వేలాది మంది అడుగులు పడుతున్నాయని తెలిపే ఓ గొప్ప మంచి సందేశాత్మకమే ఈ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అని కొనియాడారు. అలాంటి సంస్థ నిర్వహణలో పని చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేస్తున్న నన్ను గుర్తించి ఎంతో గొప్ప డా. బి. ఆర్. అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు పొందడం చాలా ఆనందంగా ఉందని తిరుమల రావు అన్నారు. డా.బి. ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం మానవ హక్కుల పరిరక్షణ కోసం మన కొప్పుల విజయ్ కుమార్ అడుగుజాడల్లో ఎంతోమంది నడవడం అభినందనీయం అన్నారు. అనంతరం డా. కొప్పుల విజయ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా నేడు హైదరాబాద్ లో వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. మానవ హక్కులు వాటి పరిరక్షణ భారత రాజ్యాంగం, విలువలు, ఉపయోగాలు గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమం సభాధ్యక్షులుగా స్నేహిత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ చీఫ్ సెక్రటరీ డా వై ఆర్ ఆర్ మోహన్ రావు, ముఖ్య సలహాదారులు మార్గం విజయ్ పటేల్, షేక్ అమీర్ హుస్సేన్, నేషనల్ బోర్డు డైరెక్టర్ కె. రవిబాబు, తెలంగాణా జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, సెక్రటరీ బి. దత్తాద్రి గౌడ్, రాష్ట్ర సమాచార హక్కు చట్ట విభాగం చైర్మన్ డా. సాప పండారి, డైరెక్టర్ మాలేపు నారాయణ, జాయింట్ డైరెక్టర్ బి. సుధాకర్, కె మధుకర్, కె. ఆదినారాయణ, కొప్పుల మనోజ్ కుమార్, పలువురు హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు శ్రీకర్-నిఖితలను ఆశీర్వదించారు.ప్రముఖ వ్యాపారవేత్త వేములపల్లి శ్రీనివాసరావు -జయలక్ష్మీ దంపతుల కుమార్తె నిఖిత పెళ్లి ఆంధ్రప్రదేశ్ గుంటూరు నగర వాస్తవ్యులు నంబూరి శివ నాగేశ్వరరావు-సునీత దంపతుల జ్యేష్ఠ కుమారుడు శ్రీకర్ తో ఖమ్మం వెంకటగిరి క్రాస్ రోడ్స్ లోని శ్రీహర్ష కన్వెన్షన్ హాలులో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హాజరై నూతన వధూవరులు శ్రీకర్-నిఖితలకు పుష్పగుచ్ఛమిచ్చి, అక్షింతలు వేసి తన ఆశీస్సులు అందజేశారు.నూతన వధూవరుల తల్లితండ్రులు శ్రీనివాసరావు-జయలక్ష్మీ, శివ నాగేశ్వరరావు-సునీత,సంకా గంగాధర్-లక్ష్మీ, వేములపల్లి వెంకటేశ్వర రావు-సామ్రాజ్యలక్ష్మీ, వేములపల్లి నరేష్ -ప్రమోదిని, వేములపల్లి నగేష్-శిరీష,వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## ఎంపీ వద్దిరాజు నూతన వధూవరులకు ఆశీస్సులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు శివకార్తీక్ -లక్ష్మీ శిరీషలను ఆశీర్వదించారు.కర్రి నాగేశ్వరరావు-వెంకటలక్ష్మీ దంపతుల కుమారుడు శివకార్తీక్ పెళ్లి లక్ష్మీశిరీషతో ఖమ్మంలోని వాసిరెడ్డి ఫంక్షన్ హాలులో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శీలంశెట్టి వీరభద్రం,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి వల్లాల ప్రసాదరావు తదితర ప్రముఖులతో కలిసి అక్షింతలు వేసి నూతన వధూవరులు శివకార్తీక్-లక్ష్మీశిరీషలకు ఆశీస్సులు అందజేశారు.వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## ఎంపీ వద్దిరాజు చిన్నారి లక్ష్మీప్రణీతకు ఆశీస్సులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చిన్నారి లక్ష్మీప్రణీతకు తన ఆశీస్సులు అందజేశారు.శెట్టిపల్లి వెంకటేశ్వర రావు మనుమరాలు డాక్టర్ కుసుమరాజు రవికుమార్-మాలతి దంపతుల జ్యేష్ఠ పుత్రిక లక్ష్మీప్రణీత నూతన పట్టు వస్త్రాలంకరణ,ఖమ్మం సత్యసాయి నగర్ రోడ్డు నంబర్ 8లో నిర్మించిన నూతన గృహ ప్రవేశం వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వరరావు,శీలంశెట్టి వీరభద్రం,రేగళ్ల కృష్ణప్రసాద్ తదితర ప్రముఖులు హాజరై అక్షింతలు వేసి లక్ష్మీప్రణీతను ఆశీర్వదించారు.ఆమె తల్లిదండ్రులు డాక్టర్ రవికుమార్-మాలతి,తాతలు వెంకటేశ్వర రావు, నాగేశ్వరరావు, వారి కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారుద.



## ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన చిరకాల అభిమాని తుపాకుల సాయిని ఆశీర్వదించారు. పుట్టినరోజు సందర్భంగా సాయి తన అభిమాన నాయకులు రవిచంద్రను ఆదివారం ఖమ్మం బురహాన్ పురంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కలిశారు.సాయికి ఎంపీ రవిచంద్ర మిఠాయి తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు,తన ఆశీస్సులు అందజేశారు.